RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 | సంచిక : 39 | గుంటూరు | బుధవారం, జూన్ 11, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

# రాజకీయాల్లోకి జూనియర్?



- ఎన్నికలు వచ్చినప్పుడల్లా అంశం తెరపైకి జూనియర్ ఎన్టీఆర్
- తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది.
- పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు
- అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉంది



**విజయవాడ**


ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయన ను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం - మిగతా 3లో

## నమో యాప్‌లో 15 ప్రశ్నలతో జన్-మాన్ సర్వే




- వివిధ రంగాలకు సంబంధించిన ఈ ప్రశ్నలకు సమాధానాలను ఉపయోగించి, మోదీ ప్రభుత్వం ప్రజల పరీక్షను ఎంత బాగా ఎదుర్కొనిందో తెలుసుకుంటారు.
- ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల కేంద్రీకృత, సమ్మిళిత, సమగ్ర పురోగతిపై దృష్టి

## మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసింది



- "గత 11 ఏళ్లలో మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేసింది
- దేశ భద్రత విషయంలో కేంద్రం వ్యవహార శైలి మారింది
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఇది స్పష్టమైంది.
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్


## మళ్లీ కులగణన..



- అధిష్టానం ఆదేశాలతో కర్ణాటక సర్కార్ కీలక నిర్ణయం
- ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మంగళవారం సూచన ప్రాయంగా ప్రకటించారు.
- రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని భావిస్తోంది.

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

- గంజాయి బ్యాచ్‌కి అడ్డుకట్ట వేయాలి: సీఎం చంద్రబాబు
- వంద శాతం మార్పు కనిపించాలి
- మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలి
- నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు.



**అమరావతి**

గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ విషయం లో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. వంద శాతం మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి.. ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి - మిగతా 3లో



## వీళ్లా మహిళల గౌరవాన్ని కాపాడేది?

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- పారదర్శక, అవినీతి రహిత, న్యాయబద్ధమైన, అధికారులకు స్వేచ్ఛ.. అన్నింటికి మించి సంక్షేమ పథకాలతో సమర్థవంతంగా గత వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగింది
- చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలన మోసాలతోనే గడిచిపోయింది
- ఇచ్చిన హామీలేవీ అమలు చేయకపోగా.. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, జనాల దృష్టి మరలించేందుకు అలజడి సృష్టిస్తున్నారు.



## ప్రధాని మోదీకి ఖర్గే సంచలన లేఖ

- లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ నియామకం ఆలస్యమవుతుండటంపై లేఖ
- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తప్పనిసరి
- స్పీకర్ తర్వాత లోక్‌సభలో రెండో అత్యున్నత స్థానం డిప్యూటీ స్పీకర్‌దే

# సంపాదకీయం

## న్యాయవ్యవస్థపై సడలుతున్న నమ్మకం

గత మార్చి నెలలో ఢిల్లీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దృశ్యాలన్నీ ప్రముఖ టివి ఛానల్లలో ప్రసారమవ్వడమే కాకుండా అన్ని పత్రికలు పతాక శీర్షికన ఆ వార్తను ప్రచురించడంతో న్యాయ వ్యవస్థ విశ్వసనీయతపై నీలి నీడలు కమ్ముకున్నాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక అపనమ్మకం కలిగించే ఇలాంటి సంఘటనల గురించి ప్రజలు పలు విధాలుగా చర్చించుకునేందుకు తావివ్వడంతో పాటు ఇలాంటి సంఘటనలు అన్ని వ్యవస్థల్ని అసంతృప్తికి గురిచేస్తాయని వారు వాపోతున్నారు. సగటు పౌరుని అనుమానాన్ని నివృత్తి చేయడం ద్వారా న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోంది. దాని కోసం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుబాటులో ఉన్న అన్ని అస్త్రాలను సంధించి జస్టిస్ వర్మను సాగనంపడానికి సిద్ధపడుతోంది. జస్టిస్ వర్మ ఇంట్లోకి ఆ నోట్లకట్టలు ఎలా వచ్చాయి? ఎవరిచ్చారు? అనే దానిపై విచారణ చేపట్టడానికి కోర్టులు అనుమతించలేదు. ఎఫ్ఐఆర్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. సుప్రీం కోర్టు ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ సుప్రీం కోర్టుయే చొరవ తీసుకుని ఇన్ హౌస్ కమిటీ (%ఫ్రశీబంవ ఴశీఎఎఱవవ%)ని వేసి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. వర్మకు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు జస్టిస్ వర్మను ఢిల్లీ నుండి అలహాబాద్ కోర్టుకు బదిలీ చేసింది. ఆయన అలహాబాద్‌కు వస్తే బహిష్కరిస్తామని అక్కడి బార్ కౌన్సిల్ ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన రావడం రిపోర్టు చేయడం జరిగిపోయినప్పటికీ కేసులు అసైన్ చేయలేదు. అలా చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల మనసులలో తొలుస్తున్న అనుమానాలకు సమాధానం కాదని పలువురు న్యాయకోవిదులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ కూడా రెండోసారి వ్యాఖ్యానించడం ఈ సంఘటన ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో అవగతమవుతున్నది. వ్యవస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచాలనే ఉద్దేశంతోనే అభిశంసన తీర్మానం అనేది రాజ్యాంగంలో ప్రవేశపెట్టబడింది. ఈ అభిశంసన అనేది హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తుల పారదర్శకతపై అనుమానాలు, విమర్శలు, ఆరోపణలు తలెత్తినప్పుడు వారిని తొలగించేందుకు చేపట్టే ప్రక్రియ. ఇది చట్టపరంగా పార్లమెంటుకు ఉన్న ప్రత్యేకమైన వెసులుబాటు. ఈ ప్రక్రియను జడ్జెస్ ఎంక్వయిరీ యాక్ట్ 1968 ద్వారా చేపడతారు. లోక్‌సభలో అయితే కనీసం 100 మంది, రాజ్యసభ అయితే 50 మంది సభ్యులు ఈ తీర్మానం మీద సంతకం చేయాలి. రాజ్యసభ ఛైర్మన్ లేదా లోక్‌సభ స్పీకర్ చేత నియమించబడ్డ విచారణ కమిటీ ద్వారా నివేదిక ఇవ్వబడుతుంది.

ఆ నివేదిక ద్వారా న్యాయమూర్తి దోషిగా తేలితే దానిని పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టబడి మూడింట రెండొవంతు మెజారిటీతో ఆమోదించబడితే రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆ మెజారిటీ సాధించడం అధికార పక్షానికి పెద్ద కష్టమేమీ కాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. విపక్షాలపై ఆధారపడకుండానే అభిశంసన ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ వర్మ తీరును విపక్షాలు సైతం తప్పు పడుతుండడంతో అభిశంసనకు మరింత బలం చేకూరడం తథ్యమని విమర్శకులు సైతం విశ్లేషిస్తున్నారు. యశ్వంత్ వర్మ కేసు విషయంలో సుప్రీం కోర్టు నియమించిన ఇన్ హౌస్ కమిటీ నివేదికలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టల ఆధారాన్ని బలంగా పేర్కొనడంతో అభిశంసనకు మరింత మద్దతు పెరగడం ఖాయమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు అభిశంసన ప్రక్రియలు చాలా అరుదుగానే జరిగాయి. 1991లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వి రామస్వామిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలతో లోక్‌సభలో 108 మంది సభ్యులచే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబడినప్పటికీ కాంగ్రెసు గైర్హాజరు కావడంతో ఈ తీర్మానం వీగిపోయింది. ఆయన పూర్తికాలం కొనసాగినప్పటికీ ఆయనకు కేసులు మాత్రం అసైన్ చేయలేదు. ఇక 2011లో కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ పై ఆర్థిక అవకతవకలపై రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదించబడింది. లోక్‌సభలో ఓటింగ్‌కు ముందే ఆయన రాజీనామా చేయడంతో ఆ వివాదం అంతటితో ముగిసిపోయింది. 2017లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి నాగార్జున్ రెడ్డిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడినప్పటికీ కొంతమంది ఎంపిలు తమ సంతకాలను ఉపసంహరించడంతో అది కూడా వీగిపోయింది. 2018లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై రాజ్యసభలో విపక్షాలన్నీఏకమై రాజకీయపరమైన అభిప్రాయాలతో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాజ్యసభ ఛైర్మన్ దాన్ని ప్రాథమిక దశలోని తిరస్కరించడంతో తీర్మానం ముందుకు పోలేదు. ఇలా వెలుగులోకి వచ్చిన సంఘటనలు కొన్ని మాత్రమేనని చీకట్లో ఇంకా ఎన్ని ఉన్నాయోనని ప్రజాస్వామికవాదులు గుసగుసలాడుకుంటున్నారు. రాజ్యాంగపరమైన అంశాలపై ఇటీవల దాఖలైన పలు పిటిషన్లను నామమాత్రమైనా పరిశీలించకుండానే ఆదిలోనే కొట్టివేయడాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచే పార్లమెంటును సైతం న్యాయమూర్తుల నియామకంలో భాగస్వామ్యం చేయకపోవడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోపక్క స్వయం ప్రతిపత్తి అనే పేరున న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాన్ని న్యాయమూర్తులే చేపట్టడం వల్ల పారదర్శకత లోపిస్తున్నదని, జవాబుదారీతనం అడుగంటుతుండడమేకాక 'అంకుల్ జడ్జ్ సిండ్రోమ్' వల్ల తమ అనుయాయులకే పెద్దపీట వేసే అవకాశం ఉన్నదని న్యాయ కోవిదులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి 99వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చిన జాతీయ న్యాయ నియామకాల కమిషన్ తరహాలో సరికొత్త కమిషన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సైతం కోరుతున్నారు. మొత్తం మీద పూర్తిస్థాయిలో వ్యవస్థను ప్రక్షాళన చేసి సగటు భారతీయునిలో రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా అడుగులు పడతాయని ఆశిద్దాం!

# ప్రచారకాండ కాదు పార్లమెంటు ద్వారానే స్పందన

'నా నరాల్లో రక్తం కాదు, సింధూరం ప్రవహిస్తోంది' ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రచార హంగామా ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఎంచుకున్న తన తరహా మాటలివి. దేశం ఎదుర్కొంటున్న తీవ్ర సవాలు ముందుకొచ్చి నిల్చున్న తరుణంలో ఆయనగానీ ఆయన ప్రభుత్వంగానీ అంతకన్నా ఏం చేయగలుగుతుంది? ఈ సర్కారుకు ఎప్పుడూ ఏ సమయంలోనూ పారదర్శకత, అంతరావలోకనతో సంబంధం లేదు. ప్రధాన మంత్రిని కేంద్ర విగ్రహంగా నిలబెట్టడం చుట్టూనే మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానం ఆధారపడింది. ఏకీకృత దౌత్యనీతిని అమలు చేయడం కన్నా ఒక విధమైన వ్యక్తి ఆరాధన పెంచడమే పనిగా పెట్టుకుంది. విదేశాంగ విధానానికి మోడీ విగ్రహాన్ని అగ్రభాగంలో వుంచడమే ప్రధానంగా చేసుకోవడంతో సంప్రదాయకమైన విదేశాంగ విధానంలోని విజ్ఞత తలకిందు లైంది. వ్యవస్థిత దౌత్య సంప్రదాయాలు తలకిందులై పోయాయి. చారిత్రకంగా భారతదేశ విదేశాంగ విధానం దాని అంతర్గత పునాదులపై ఆధారపడి రూపొందింది. సజీవమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్య విధానంతో నడిచే వైవిధ్యం, సామాజిక ఆర్థిక న్యాయాలకు కట్టుబాటు సూత్రాల దృఢత్వంపై ఆధారపడింది. ప్రపంచ దేశాలలో భారతదేశ ప్రతిష్ట పెరగడానికి ఈ సూత్రాలు గట్టి ప్రాతిపదికగా పనిచేశాయి. బహుళత్వంతో కూడిన ఒక దేశపు సమాన పౌరసత్వంపై ఆధారపడిన భిన్నత్వంలో ఏకత్వం భారత రిపబ్లిక్‌కు విలక్షణమైన సంకేతంగా వుంటూ వచ్చింది. ఈ వారసత్వం దెబ్బతినిపోవడమే ఇప్పటి విషాదం. క్రమబద్ధమైన సూత్రాలపై ఆధారపడిన విదేశాంగ విధానం స్థానంలో వ్యక్తి కేంద్రకంగా వ్యక్తిగత ఇమేజి ప్రాతిపదికగా నడిచే దౌత్యనీతి ఆక్రమించింది. అయితే ఈ విధానం నిలిచేది కాదు. ప్రత్యేకించి ఇండియా వంటి దేశానికి. దశాబ్దాల పాటుసాగిన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ స్వాతంత్ర పోరాటంతో ఈ దేశానికి అంతర్జాతీయ ప్రతిష్ట ఏర్పడింది. ఆ క్రమంలో అది లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా రూపు దాల్చింది. ఈ వారసత్వం నుంచి దూరం కావడం అనేది ఆరెస్సెస్ డీఎన్ఏ లోనే వున్న లక్షణం. పహల్గాం హత్యాకాండ నేపథ్యంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ప్రభుత్వం ఎట్టకేలకు 'నిఘా లొసుగులు' వున్నాయని ఒప్పుకోక తప్పలేదు. అయితే ఈ ఒప్పుకోలు చాలా ఆలస్యంగా అరకొరగానే జరిగింది. ఇప్పటికీ ప్రభుత్వం ఈ లొసుగులు ఎలాంటివో ఎంత విస్తృతంగా వున్నాయో మాత్రం స్పష్టీకరించలేదు. వైమానిక దళ ప్రధానాధికారి అనిల్ చౌహాన్ సింగపూర్‌లో ఒక భద్రతా సదస్సు సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజుల ఘర్షణలో యుద్ధ విమానాల నష్టపోయామని ఒప్పుకున్నారు. అయితే అంతకు మించి ఆయన మరేమీ చెప్పలేదు. అలాంటి అసంపూర్ణ వివరణలు, వైఫల్యం లోతుపాతులు పూర్తిగా వివరించ జాలవు. ప్రస్తుత సంక్షోభం రీత్యా మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన రికార్డు–మరీ ముఖ్యంగా 370వ అధికరణం రద్దు తర్వాత–ఎలా వుందో విస్మరించలేము. 370వ అధికరణం తీసిపారేయడం, విలీన ఒప్పందంతో ముడిపడిన కీలక చారిత్రక సత్యాలను తోసిపుచ్చడం భారత యూనియన్‌లో జమ్ముకాశ్మీర్ కలసిపోయినప్పటి వారసత్వాన్ని దెబ్బతీశాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జమ్ముకాశ్మీర్ ప్రజలు ప్రత్యేకించి లోయవాసుల పాత్రను వమ్ము చేశాయి.

పహల్గాం తర్వాత ఇది మరింత కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది. ఈ హత్యాకాండకు వ్యతిరేకంగా లోయ పొడుగునా వున్న ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెల్పిన పరిస్థితులలో శక్తివంతమైన ఈ ప్రజా ఐక్యతను చాలా సానుకూల పరిణామంగా చూడవలసి వుండింది. కాని ప్రభుత్వం ఆ వాస్తవాన్ని గుర్తించడం గానీ అభినందించడం గానీ జరగలేదు. అందుకు బదులుగా కాశ్మీర్ ప్రజలనే ఈ దాడిలో ఇరికించేందుకు ప్రయత్నాలు జరిగాయి. దానివల్ల ప్రభుత్వ నిజమైన ఉద్దేశం ఏమిటో అసలైన సైద్ధాంతిక దృక్పథం ఏమిటో బహిర్గతమైంది. గతంలో ప్రభుత్వాలు రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య, లౌకిక సూత్రాలను నిలబెట్టేవిధంగా నిష్పక్షపాత వైఖరితో వ్యవహరిస్తే దాని స్థానంలో ప్రజలనూ అటూ ఇటూ రెండుగా విభజించే విధానం తెచ్చిపెట్టారు. టెర్రరిజంపై పోరాటం కేవలం సైనిక ఘర్షణగానే పరిమితం చేయడం కుదిరేపని కాదు. నిజంగా శాంతిని కోరుకుంటే విధాన స్పష్టత వుండాలి. జాతీయ సమైక్యతను పటిష్టం చేసే చర్యలలో అది ప్రతిబింబించాలి. విదేశాంగ విధానం, దౌత్యం వేర్వేరు ప్రయత్నాలు కాదు. దేశీయ విధానాల కొనసాగింపే అవి. మతపరమైన సమీకరణ పెంచడమూ, ప్రజాస్వామిక హక్కులూ మైనార్టీల హక్కులను హరించడం గత పదకొండేళ్ల పరిణామాలు గమనిస్తే ప్రధానంగా వుంటున్న దాటవేయలేని వాస్తవం, ప్రత్యేకించి ఇప్పుడున్న పరస్పర సంబంధిత సమాచార చోదిత అంతర్జాతీయ సందర్భంలో అలా సాధ్యమయ్యేది కాదు. పహల్గాం దాడి తర్వాత ముస్లింలపై 184 ముస్లిం వ్యతిరేక విద్వేష నేరాలు జరిగినట్టు పౌర బృందాలతో కూడిన ఒక నిజ నిర్ధారణ సంఘం నివేదించింది. మొత్తంగా ముస్లింలు ప్రత్యేకించి కాశ్మీరీలు లక్ష్యంగా ఈ నేరపూరత చర్యలు జరిగాయి. ఈ చర్యలు నిరాటంకంగా సాగుతూనే వున్నాయి. పహల్గాం హత్యాకాండకు సంబంధించి సాధికారికమైన ఆధార పత్రాల సేకరణ, ప్రభుత్వ ప్రేరిత ఉగ్రవాద బృందాల సీమారంత కార్యకలాపాల పథకాల వివరాలు జరక్కపోవడం అంతర్జాతీయ వేదికలపై భారత వాదనలను మరింత బలహీనం చేసింది. పాకిస్తాన్ ఉద్దేశాల విషయంలో దేశ ప్రజలు నిజమని భావించచ్చుగాని అంతర్జాతీయ సమాజాన్ని ఒప్పించాలంటే మరింత బలమైన పారదర్శక సాక్ష్యాధారాలు కావాలి. మాజీ సైనిక దళాల ప్రధానాధికారి జరనల్ మనోజ్ నిర్వాణే మాటల్లో అలాంటి అరుదైన ఒక స్పష్టత కనిపించింది. "యుద్ధమేమీ కాల్పనిక కవిత కాదు. మీ బాలీవుడ్ సినిమాలా వుండదు. అది చాలా తీవ్రమైన వ్యవహారం. బుద్ధిహీనులు మనపై యుద్ధం రుద్దినా మనం దానిపై కేరింతలు కొట్టవలసింది లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. శాంతియుత చర్చలకే ప్రాధాన్యతనిస్తూ యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. ఈ దౌత్యపరమైన ప్రయత్నాల విస్తరణలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన 59 మంది ఎంపీల బృందాలు 32 దేశాలలో పర్యటిస్తున్నాయి. విదేశాలలో పార్లమెంటు సభ్యులకు, నిపుణలకు మేధావి బృందాలకు మీడియా ప్రతినిధులకు పహల్గాం సంఘటనపై భారత ప్రభుత్వ వైఖరిని తెలియజేయడం ఈ యాత్రల లక్ష్యం. అయితే ఇలా వెళ్లిన దేశాలలో భారత్ ఇరుగు పొరుగు దేశం ఒకటైనా లేదు. 'నా నరాల్లో రక్తం కాదు, సింధూరం ప్రవహిస్తోంది' అంటున్న ప్రధాని నరేంద్ర మోడీ మాటలతో సహా దేశంలో చెప్పుకుంటున్న దానికి ఈ దౌత్య యాత్రలు పూర్తి భిన్నమైన దిశలో నడుస్తున్నాయి. టెర్రరిస్టు వ్యతిరేక చర్యలే ఈ ప్రభుత్వ అతి గొప్ప విజయాలుగా చేస్తున్న ప్రకటనలూ ఇందుకు విరుద్ధంగానే వున్నాయి. అయితే ఆలస్యంగా మొదలైన ఈ దౌత్య యాత్రల ప్రయత్నం ఏ మేరకు జయప్రదమవుతుందో ఇప్పటికే తేలిపోయింది. పాకిస్తాన్ ఐఎంఎఫ్ దగ్గర పది వేల కోట్ల డాలర్లు, ప్రపంచ బ్యాంకు దగ్గర నాలుగు వేల కోట్ల డాలర్లు అప్పు తెచ్చుకోవడానికి ఎవరి నుంచి ఎలాంటి వ్యతిరేకతా లేకపోయింది. ఇజ్రాయిల్, ఆఫ్ఘనిస్థాన్ లోని తాలిబాన్ ప్రభుత్వం తప్ప మరే దేశమూ భారత వైఖరిని సమర్థించింది లేదు. వాస్తవాలను కప్పిపుచ్చడం వల్ల ఎవరికీ ప్రయోజనం వుండదు. దశాబ్దాలుగా కొనసాగుతున్న సింధు జలాల ఒప్పందాన్ని హఠాత్తుగా తిరస్కరించడంతో ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. సరిహద్దులలోని నదుల నీళ్లను వాటి పైన కింద గల పరీవాహక ప్రాంతాల వినియోగ హక్కును గుర్తించడం అంతర్జాతీయ అంగీకృత సూత్రం. పరస్పరం కదుర్చుకున్న ఒక ఒప్పందం నుంచి ఏకపక్షంగా వైదొలగడం పట్ల ప్రపంచ దేశాల మద్దతు లభించడం కష్టం. ఆచరణలో చూస్తే భారత దేశానికి నదీ ప్రవాహాన్ని ఆపివుంచేందుకు అవసరమైన రిజర్వాయర్ సామర్థ్యం కూడా లేదు. ప్రభుత్వం నీటి ప్రవాహం వివరాలు ప్రచురించడం మానేసింది. అంటే దీనివల్ల వరదలో లేక కరువులో వస్తే పాకిస్తాన్ రైతులు, సామాన్య ప్రజలే అత్యధికంగా నష్టపోతారన్నమాట. వారు భారతీయులైనా పాకిస్తాన్ ప్రజలైనా టెర్రరిజంపై పోరాటం టెర్రరిస్టులపై జరగాలి గానీ ప్రజలపై కాదు. టెర్రరిస్టులను ఏకాకులను చేయాలి. మొత్తం ప్రజలపై పోరాటం ఎన్నటికీ సానుకూల ఫలితాలను ఇవ్వజాలదు. ఒక సమగ్రమైన సూత్రబద్ధమైన వ్యూహానికి మారుగా వ్యూహాత్మక చర్యలకు దిగడం వల్ల ప్రయోజనం లేదు. సరిగ్గా ఈ కారణం వల్లనే ప్రతిపక్షాలు ఈ సంక్షోభానికి సంబంధించిన అన్ని కోణాలు చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపాలని కోరుతున్నాయి. అలాంటి ప్రత్యేక సమావేశమే వాతావరణంలో స్పష్టత తెచ్చేందుకు సరైన వేదిక అవుతుందని 16 ప్రతిపక్షాలు ప్రభుత్వానికి లేఖ రాశాయి. మన ముందున్న సవాళ్లను ఎదుర్కొనడానికి అతుకుల బొంత పరిష్కారాలు పనికిరావు. ప్రధాని మోడీని యుద్ధ కాలపు నేతగా చూపించే భారీ కటౌట్లు, బ్యానర్లు ఇప్పుడు కూడా దేశమంతటా దర్శనమిస్తు న్నాయి. ఈ విధంగా సాయుధ ఘర్షణను రాజకీయంగా ఉపయోగించుకోవడం గురించి ఎన్నికల సంఘంతో జరిపిన చర్చల సందర్భంలో మేము ఆందోళన వెలిబుచ్చాము. ఎన్నికల అవసరాల కోసం దేశంలో ప్రచారం చేసుకుంటే అది అంతర్జాతీమ వేదికలపై బెడిసికొట్టే ప్రమాదముంది. భారత ప్రభుత్వం యుద్ధోన్మాదంతో వ్యవహరించిందని భావించే అవకాశముంటుంది. డోనాల్డ్ ట్రంప్ జోక్యం లోగుట్టు ఏమిటనేదానిపై కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సి వుంటుంది. అది మూడో పక్షం మధ్యవర్తిత్వమే అవుతుంది. ద్వైపాక్షిక అంశాలలో బయటివారి జోక్యం వుండరాదంటూ భారతదేశం సుదీర్ఘ కాలంగా అనుసరి స్తున్న ఏకాభిప్రాయానికి ఇది పూర్తి విరుద్ధమైన చర్య అవుతుంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కోసం ఒక గట్టి ప్రయత్నం వెనువెంటనే సూటిగా ప్రారంభం కావాలి. జమ్ము కాశ్మీర్‌కు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించడంతో పాటు రోజువారీ పాలన లోనూ ప్రజాస్వామ్య, లౌకిక సూత్రాలను మళ్లీ తీసుకురావాలి. ప్రస్తుత సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి అర్థవంతమైన మార్గం అదొక్కటే అవుతుంది.

# పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతున్న అభూత కల్పనలు

ఆర్థికవేత్తలు పెట్టుబడిదారీ వ్యవస్థ గురించి అభూత కల్పనలు చాలానే అల్లారు. అటువంటి కల్పనల్లో డేవిడ్ రికార్డో అల్లినది రెండు శతాబ్దాలకు పైనే కొనసాగింది. యంత్రాలను ప్రవేశ పెట్టడాన్ని మొదట్లో చాలా ఉత్సాహంగా ఆహ్వానించినవాడు రికార్డో. అతని కాలంలో కార్మిక సంఘాలు.. యంత్రాల ప్రవేశం వల్ల నిరుద్యోగం పెరుగుతుందని చేసిన వాదనలన్నింటినీ అతడు తోసిపుచ్చాడు. "ఆర్థిక సూత్రాలు" అన్న అతడి గ్రంథం మూడవ ప్రచురణలో మాత్రం ఒక అధ్యాయాన్ని ప్రత్యేకంగా యంత్రాల గురించి అదనంగా చేర్చాడు. అందులో యంత్రాల ప్రవేశం వల్ల నిరుద్యోగం పెరుగుతుందని రికార్డో అంగీకరించాడు. ఐతే, అది తాత్కాలికమేనని, యంత్రాల వల్ల లాభాల రేటు పెరుగుతుంది కనుక సంపద పోగు పడడానికి, వృద్ధి వేగవంతం కావడానికి అది తోడ్పడుతుందని, దీర్ఘకాలంలో దాని వలన మరిన్ని ఎక్కువ ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని వాదించాడు. రికార్డో వాదనను కార్ల్‌మార్క్స్ తన "అదనపు విలువ సిద్ధాంతం" లో చాలా నిశితంగా విమర్శించాడు. రికార్డో వాదన పలు కారణాల రీత్యా తప్పు అని స్పష్టం చేశాడు. మొదటిది: రికార్డో యంత్రాలను ప్రవేశ పెట్టడం అనేది ఏదో ఒకసారి మాత్రమే జరిగే ప్రక్రియగా పరిగణించాడు. కాని పెట్టుబడిదారీ సమాజంలో సాంకేతిక మార్పులు అనేవి నిరంతరం జరిగే ప్రక్రియ. ఒక స్థాయి యంత్రాలకు బదులు మరొక స్థాయి యంత్రాలను తరచూ ప్రవేశ పెడుతూనే వుంటారు. అటువంటి సాంకేతిక పురోగతి ఫలితంగా లాభాల రేటు, సంపద పోగుబడడం అనేది పెరుగుతూనే వుంటుంది. అందుచేత అటువంటి యాంత్రీకరణ ఫలితంగా అందరికీ ఉపాధి కల్పించే పరిస్థితి అంతకంతకూ దూరమైపోతూ వుంటుంది. రెండవది: సే సూత్రం చెల్లుబాటు అవుతుందని రికార్డో భావించి దాని ప్రాతిపదికన తన వాదనను రూపొందించాడు. ఆ సూత్రం ప్రకారం "స్థూల డిమాండ్‌కు ఏనాడూ కొరత ఉండదు. పెట్టుబడిదారుల వద్ద పోగుబడిన సంపదనంతటినీ మళ్ళీ పెట్టుబడుల రూపంలో పెడతారు గనుక పోగుబడే సంపద పెరిగిన మేరకు పెట్టుబడులూ పెరుగుతూపోతాయి, దాని వలన అదనపు ఉపాధి అవకాశాలూ పెరుగుతూ పోతాయి. మార్కెట్ పెరుగుదలను అనుసరించి పెట్టుబడులు ఉండవు. ఎందుకంటే సంపదను డబ్బు రూపంలో దాచుకునేందుకు ఎవరూ సిద్ధంగా ఉండరు. అందువలన ఆ సంపద యావత్తూ పెట్టుబడులుగా మార్కెట్‌లోకి ప్రవేశిస్తుంది. దాని వలన ఉపాధీ పెరుగుతుంది. డిమాండ్ కూడా పెరుగుతుంది." ఐతే ఈ వాదన అవాస్తవికమేగాక, తార్కికంగా కూడా చెల్లదు. పెట్టుబడి ఎప్పుడూ మార్కెట్ పెరుగుదలను బట్టి ఉంటుంది అన్న వాస్తవాన్ని మనం గుర్తించినప్పుడు యంత్రాల ప్రవేశం కారణంగా కార్మికుల వేతనాల కోసం అంతవరకూ వెచ్చించిన సొమ్ము తగ్గి లాభాలు పెరుగుతాయి. అదే సమయంలో లాభాలు పెరిగే రేటు తగ్గుతుంది. ఎలాగో చూద్దాం. యంత్రాల ప్రవేశం ఫలితంగా వెంటనే నిరుద్యోగం పెరుగుతుంది. శ్రామిక ఉత్పాదకత పెరుగు తుంది కాని వేతనాల ఖర్చు మాత్రం పెరగదు. అందువలన వేతనాలకు చేసే ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయి. కార్మికుల వేతనాలను వారు దాదాపు పూర్తిగా ఖర్చు చేస్తారు. కాని లాభాల్లో ఒక చిన్న భాగాన్ని మాత్రమే యజమానులు ఖర్చు చేస్తారు. అందువలన మొత్తం ఆదాయంతో పోల్చినప్పుడు మొత్తం వినిమయం తగ్గుతుంది. దాని వలన సరుకులు చెల్లుబాటు కాకుండా మిగిలిపోతాయి. అధికోత్పత్తి స్థితి ఏర్పడుతుంది. దాని ఫలితంగా వాస్తవంగా సంపద పోగుబడే రేటు తగ్గిపోతుంది. యంత్రాలను ప్రవేశ పెట్టడం వలన అంతిమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న రికార్డో వాదనకు భిన్నంగా, వాస్తవానికి ఆ యాంత్రీకరణ ఉపాధి అవకాశాల పెరుగుదలను దెబ్బ తీస్తుంది. ఏదైనా ప్రత్యేక కాలాల్లో కొత్త యంత్రాలను వేటినీ ప్రవేశ పెట్టకుండా పాత స్థాయి యంత్రాలనే కొనసాగించినప్పుడు నిరుద్యోగం తగ్గవచ్చు. కాని అందుకు తొలుత చేపట్టిన యాంత్రీకరణ ఎంతమాత్రమూ కారణం కాదు. యాంత్రీకరణ కారణంగా ఎన్ని ఉద్యోగాలు పోయాయో వాటివరకూ అయినా తిరిగి కల్పించడం అనేది కొంతకాలం దాటిన తర్వాత కూడా జరగదు. రికార్డో చిత్రించిన ఈ పెట్టుబడిదారీ రూపం పెట్టుబడిదారీ విధానానికి ప్రమాణంగా నేటికీ ఆమోదించబడుతోంది. మొదట్లో ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా, అంతిమంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అందరికీ సౌభాగ్యాన్ని అందిస్తుంది అని నమ్ముతూంటారు. ఐతే ఇది ఏమాత్రమూ వాస్తవం కాదు. పెట్టుబడిదారీ విధానం ప్రవేశపెట్టినప్పుడు తలెత్తే ఇబ్బందులను, కష్టాలను తర్వాత కాలంలో లేకుండా చేయగల ఏర్పాటు ఏదీ పెట్టుబడిదారీ విధానంలో లేనే లేదు. ఇక్కడ ఒక ప్రశ్న రావొచ్చు. ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం మొదట ప్రారంభం అయిన పశ్చిమ యూరప్ దేశాలలో ప్రజల జీవన పరిస్థితులు ప్రారంభం నాటికన్నా తర్వాత కాలంలో వాస్తవంగా చాలా మెరుగుపడ్డాయి కదా? ఇదెలా జరిగింది? పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి జరిగిన చారిత్రిక సందర్భాలు రెండు ఉన్నాయి. వాటిని పరిశీలిస్తే ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. మొదటిది: యూరప్ నుంచి చాలా భారీ సంఖ్యలో కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి ఉష్ణ, సమశీతోష్ణ మండలాలలకు వలసలు పోయారు. ఈ దేశాలన్నీ వారి ఆక్రమణకు గురయ్యాయి. వారంతా అక్కడే స్థిరపడ్డారు. ఆ తర్వాత కాలంలో యూరప్ నుంచి ఇండియా, చైనా, ఇండోనేషియా, ఇండో–చైనా వంటి దేశాలకు పోయినవారు వాటిని తమ వలసలుగా మార్చుకున్నారు.

మొదటి దశలో వలసలు పోయిన ప్రదేశాల్లో భూములను ఆక్రమించుకున్నారు. వాటిని సాగు చేయసాగారు. అప్పుడు యూరప్‌లో ఉండిపోయిన కార్మికుల కనీస వేతనాల స్థాయి పెరిగింది. నిరుద్యోగమూ తగ్గింది. ఆ విధంగా ఈ వలసలు యూరప్‌లో యాంత్రీకరణ దుష్ఫలితాలైన నిరుద్యోగం వంటివి కొనసాగకుండా చేయగలిగాయి. యూరప్ జనాభాతో పోల్చితే అక్కడి నుండి జరిగిన వలసల స్థాయి చాలా ఎక్కువ. దాదాపు 19వ శతాబ్దం అంతా, మొదటి ప్రపంచ యుద్ధం మొదలయే దాకా, యూరప్ నుండి వలసలు పోతూనే వున్నారు. వారు దాదాపు 5 కోట్ల మంది! బ్రిటన్ వంటి దేశంలోనైతే దేశ జనాభా వృద్ధి ఏటేటా ఎంత ఉండేదో, దాదాపు అందులో సగం మేరకు వలసలు ఉండేవి. ఇటువంటి స్థాయిలో వలసలు పోవడం, అది కూడా దీర్ఘకాలం పాటు కొనసాగడం వలన యూరప్ దేశాల్లో కార్మికులకు చాలా డిమాండ్ ఉండేది. ఆ దేశాలు యాంత్రీకరణ కారణంగా ఏర్పడిన నిరుద్యోగాన్నంతటినీ వలసల రూపంలో ఎగుమతి చేసేశాయని చెప్పవచ్చు. ఇది తమ తమ దేశాల హద్దులను దాటిపోయి ఇతర ప్రదేశాలను ఆక్రమించుకోడం కారణంగా జరిగిన పరిణామమే తప్ప అంతర్గతంగా ఆయా దేశాల్లోని పెట్టుబడిదారీ వ్యవస్థ పరిష్కరించినది కాదు. ఇక రెండవ కారణం: తాము జయించి వలసలుగా మార్చుకున్న ఇండియా వంటి దేశాలలో స్థానికంగా ఉన్న పరిశ్రమలను నాశనం చేసి సామ్రాజ్యవాద వేశాలు తమ ఉత్పత్తులను ఆ వలస దేశాల మార్కెట్లలో ప్రవేశ పెట్టడం జరిగింది.

అందువలన తమ స్వంత దేశాల్లో యాంత్రీకరణ కారణంగా తలెత్తే నిరుద్యోగాన్ని దేశీయ ఆర్థిక వ్యవస్థ ద్వారా గాక, ఇతర దేశాల్లో మార్కెట్లను ఆక్రమించడం ద్వారా పరిష్కరించుకున్నారు. ఇప్పటికీ మూడవ ప్రపంచ దేశాలలోని భారీ నిరుద్యోగాన్ని తమ స్వంత లాభాలను పెంచుకోడానికి వాడుకుంటూనే వున్నారు. ఈ విధంగా పశ్చిమ దేశాల్లో యాంత్రీకరణ ఫలితంగా తలెత్తిన నిరుద్యోగాన్ని వలసలకు పోవడం ద్వారా, కొన్ని దేశాలను వలసలుగా మార్చి దోపిడీ చేయడం ద్వారా పరిష్కరించుకున్నారన్న చారిత్రిక కారణాలను పరిశీలించకుండా, ఆ పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థలలో యాంత్రీకరణ పర్యవసానాలను అక్కడి వరకే పరిశీలించడం వలన మనకు తప్పుడు నిర్ధారణలు వస్తాయి. ఆ దేశాల్లో యాంత్రీకరణ ఫలితంగా ఏర్పడిన నిరుద్యోగం తర్వాత కాలంలో అదృశ్యమైపోయినట్లే మన దేశంలో కూడా జరుగుతుందన్న భ్రమ కలుగుతుంది. ప్రస్తుతం మూడవ ప్రపంచ దేశాలకు చాలా కీలకమైన సమస్య ఇది. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ అను నిత్యమూ సాగించే ప్రచారాన్ని దైవ వాక్కులాగా స్వీకరిస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాలు పెట్టుబడిదారీ విధానాన్ని ఎటువంటి పరిమితులూ, నియంత్రణలూ లేకుండా అమలు జరిపితే కాలక్రమంలో మన దేశాలు కూడా పశ్చిమ యూరప్ దేశాల మాదిరిగా సంపన్న దేశాలు అయిపోతాయన్నదే ఆ ప్రచారం. పశ్చిమ యూరప్ అనుభవాన్ని ఉదాహరణగా చూపించడం వలన వాస్తవాన్ని సక్రమంగా అర్థం చేసుకోలేని స్థితి ఏర్పడుతోంది. మన దేశంలో తొలి తరం ప్రణాళికావేత్తలు పి.సి.మహలనోబిస్ వంటి వారికి పశ్చిమ యూరప్ అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు పూర్తిగా తెలుసు. అందుకే వారు పెట్టుబడిదారీ విధానాన్ని దాని ఇష్టానికి వదిలి పెట్టలేదు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరిగా ఉండాలని వారు తలిచారు. అంతేకాక, చిన్న, కుటీర పరిశ్రమలను రక్షించడం ప్రభుత్వ విధానంలో భాగంగా ఉండాలని భావించారు. ఒకపక్క భారీ పరిశ్రమల స్థాపనను మహలనోబిస్ బలంగా సమర్థిస్తూనే, రెండవ పంచవర్ష ప్రణాళిక నాటికి ఆయన ఉపాధి కల్పనకు, వినిమయ వస్తువులు ఎక్కువగా అందుబాటులోకి రావడానికి వీలుగా చిన్న, కుటీర పరిశ్రమల విస్తరణ జరగాలని నిర్దేశించారు. చైనాలో కూడా ఇదే కాలంలో ఇదే విధంగా ఆలోచనలు జరిగాయి. వలస విధానం నుండి విముక్తి పొందిన మూడవ ప్రపంచ దేశాలలో ఎక్కువ చోట్ల అమలు జరిగిందిదే. ప్రస్తుతం దేశంలో ఆర్థిక విధానాల మీద చర్చ దయనీయంగా దిగజారింది. 200 సంవత్సరాల క్రితం పెట్టుబడిదారీ విధానం గురించి ప్రచారం చేసిన అభూత కల్పనలనే నేటికీ వాస్తవం అని భావిస్తూ ప్రచారం చేస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాల్లో, మన దేశంతో సహా, పేదరికం తగ్గిపోయిందంటూ అబద్ధాలను ప్రచారం చేస్తూ అభూత కల్పనలను సమర్థించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అభూత కల్పనల నుండి ఎంత త్వరగా బైట పడితే దేశానికి అంత మంచిది.

# పిల్లల ఆట హక్కును హరిస్తున్నామా !

ఆటలు పిల్లల జన్మ హక్కు. బాల్యం ఆటలకు నెలవు. ఆటల్లో ఆనందాన్ని పొందడం చిన్నారులకు ఇష్టమైన ఏకైక దినచర్య. పిల్లలు, పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు, యువత తప్పక ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలి. ఆటలతో అనేక ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఆటలు దోహదపడతాయి. చిన్నారుల్లో సృజనశీలత పెంచడం, సామాజిక నైపుణ్యాలను వృద్ధి చేయడం, ప్రపంచ పోకడల గూర్చి అవగాహన పరుచుకోవడం ఆటలతో సుసాధ్యం అవుతుంది. ఆటల ద్వారా పిల్లలు తమ బావోద్వేగాలను వ్యక్తం చేయడం, నిలకడను అలవర్చుకోవడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, అమిత సంతోషాలను పొందడం జరుగుతుంది. ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల్ని ఆల్–రౌండర్లుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఉజ్వల భవితకు గట్టి పునాదులు వేయడం, ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతగల పౌరులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులు, సంరక్షకులు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆటలు ఒక వినోదాన్ని అందించే వేదికలు మాత్రమే కాదని, అన్ని వర్గాల, వయస్సుల వారికి ఆటలు ఒక సార్వత్రిక భాషగా జాతీయతాభావం, సాంస్కృతిక వికాసం, సామాజిక–ఆర్థిక ప్రగతి ముడిపడి ఉంటాయి. పిల్లలకు ఆటల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస చొరవతో ఆటల ప్రయోజనాలను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, విద్యాలయ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పౌర సమాజానికి వివరించడానికి ప్రతి ఏట 11 జూన్ రోజున "అంతర్జాతీయ ఆటల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ప్లే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ ఆటల దినం ఇతివృత్తంగా "ఆటలను ఎంచుకొండి – ప్రతి రోజు (చూజ్ టు ప్లే – ఎవ్రీ డే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పిల్లలకు చేరువగా ఆటలు తీసుకురావడానికి ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు, పౌర సమాజం కూడా ప్రాధాన్యతాక్రమంలో చొరవ చూపాలి. ఆటల సంస్కృతిని కాపాడడం, ప్రోత్సహించడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలుసుకోవాలి. నేర్చుకోవడానికి ఓ శక్తివంతమైన వేదిక ఆట స్థలం మాత్రమే. ఆటలతో పిల్లల్లో మేధో, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుంది. ఆటల ద్వారా జట్టుతో కలిసి పని చేయడం (టీమ్ స్పిరిట్), క్రీడా స్ఫూర్తి పెంపొందించబడడం, నాయకత్వ లక్షణాలు పెరగడం, నిలకడను నేర్చుకోవడం, సామాజిక సవాళ్లను ఎదుర్కోవడం, ఓటమిని ఆకళింపు చేసుకోవడం, భయాన్ని జయించడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఊహాశక్తి, సృజనశీలత, ఆవిష్కరణ ద్వారాలు తెరుచుకుంటాయి. ఆటల ద్వారా పాఠాలు సులభంగా అర్థం కావడం, సమగ్ర శ్రేయస్సు ఒనగూడడం, ఆశావహ దృక్పథం పెరగడం జరుగుతుంది. ఆటలు పిల్లల్లో మానసిక ఉత్సాహాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తుల సమయంలో పిల్లల పరిస్థితులు దుర్భరంగా ఉంటాయి. ఇలాంటి సమయాల్లో పిల్లల్ని సంతోష పెట్టడానికి ఆటలు మాత్రమే సరైన సాధనాలుగా పని చేస్తాయి. నేటి విద్యావిధానంలో ర్యాంకులు, మార్కులు, గ్రేడ్ల వరదల్లో తల్లిదండ్రులు కూడా కొట్టుకుపోతున్నారు. పిల్లలు ఆడు కావడానికి తల్లిదండ్రులు సరైన సమయం కూడా ఇవ్వడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 78 శాతం మంది పేరెంట్స్ ఆటలు అవసరమని భావించడంతో లేదని, 73 శాతం మంది పిల్లలు తమ తల్లితండ్రులు అనుమతించడం లేదని తెలపడం విచారకరం. పేదరికం, అవిద్య, సంక్షోభాలు, విపత్తులు, వివక్ష లాంటి అంశాలు పిల్లలను ఆటలకు దూరం చేస్తున్నాయి. ఆటల రూపంలో పాఠాలు నేర్పడం ఓ మహోన్నత బోధన పద్ధతి అని నేడు ప్లే స్కూల్స్ పేరుతో పాఠశాలలు వెలుస్తున్నాయి. ఆటల ఆధార బోధనలు పిల్లలకు సంతోషాలతో కూడిన చక్కటి, సులభమైన అవగాహనను కల్పిస్తున్నాయి. ఆటల ద్వారా పిల్లలకు ఓపిక, సహనం, సామాజిక సమ్మిళిత భావనలు, సంక్షోభాల నివారణ, శాంతి స్థాపన లాంటివి ఒనగూడుతాయి. పిల్లలు ఆడుకోకవం వారి కనీస మానవ హక్కు. అలాంటి ఆడుకునే హక్కును హననం చేస్తే పిల్లల ఉజ్వల భవితకు తీవ్ర విఘాతం కలుగుతుంది. పిల్లల జీవితంలో ఆటలు ఓ చక్కటి ప్రవర్తనకు మార్గం చూపుతాయి. ప్రపంచ పోకడలను ఆకళింపు చేసుకోవడం, విశ్వ రహస్యాలను ఆవిష్కరించుకోవడం, తమ లక్ష్యాలు ధైర్యంగా చేరుకోవడం, చక్కటి సంభాషణాచాతుర్యాన్ని అలవర్చుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆటలను ఆడడానికి పిల్లలను ప్రోత్సహిద్దాం, వయస్సును మరిచి పిల్లలుగా మారుతూ వారితో కలిసి ఆటలు ఆడదాం. ఆటలు ఆనందాన్ని పంచే దివ్య సాధనాలని, అమూల్యమైన సంతోషాలను బహుకరించే వేదికలు ఆటలు మాత్రమే అని తెలుసుకుందాం, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆటలతో పునాదులు వేద్దాం.

# భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలి,

-భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం,
-ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం,
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జూన్ 10(ప్రుదయం ప్రతినిధి) భూభారతి రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెల్కపల్లి మండలం రాకొండ గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... భూభారతి రెవెన్యూ సదస్సులలో ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేయాలన్నారు.విచారణ పూర్తయిన వెంటనే ఆన్ లైన్ లో నమోదు చెయ్యాలని, సమస్యల పరిష్కారానికే ప్రభుత్వంరెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని కలెక్టర్ తెలిపినారు. భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి భూసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు.

## మున్సిపాలిటీ డివిజన్లో నిర్మాణ మార్పులు చేర్పులు గురించి మున్సిపాలిటీ సిబ్బందికి

వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అశ్వారావుపేట, జూన్09(ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మంగళవారం అశ్వారావుపేట మున్సిపాలిటీ ఆఫీస్ నందు కమిషనర్ ఆదేశానుసారం విధుల్లో ఉన్న సెక్రటరీ కీ, మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది. డివిజన్ల నిర్మాణంలో ఉన్న తప్పులు తడకలను, సరిచేసి భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా మార్పులు చేయాలని ప్రధానంగా పేరాయిగూడెం పంచాయితీ మున్సిపాలిటీగా ఏర్పడి అశ్వారావుపేటలో కలిసిందని అక్కడ ఏర్పడిన డివిజన్లలో నిర్మాణం గందరగోళం ఉందని తెలిపారు, మున్సిపాలిటీ వ్యాప్తంగా ఎక్కడ ఏ అవకతవకలు ఉన్న సరిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మున్సిపాలిటీ నిర్మాణాన్ని నెలకొల్పాలని, అలాగే పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని వినతి పత్రంలో తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ ప్రతినిధి యూ.ఎస్ ప్రకాష్ రావు, పార్టీ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ బి. హరి సింగ్






రంగారెడ్డి జిల్లా. జూన్09(ప్రుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ ను గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసికతనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రినిగదులను రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ బి. హరి సింగ్ జిల్లాఅదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించిసంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాలవిషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ బి. హరి సింగ్ అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తోకలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంభద్రపరిచిన గోడౌన్ ను వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాజేందర్ నగర్ ఆర్డీఓ. వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్‌హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు, బిజెపి పార్టీ నుండిశ్రీధర్, బిఎస్పి పార్టీ నుండి శ్రీనివాస్, ఎం.ఐ.ఎం పార్టీ నుండి తాహెర్(ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్





నారాయణపేట టౌన్ జూన్10 (ప్రుదయం ప్రతినిధి) నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కాలేజీలో కి ఇటీవలే మార్చబడిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి చెందిన వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఐసియు, ఫార్మసీ, రిజిస్ట్రేషన్ విభాగాలను చూశారు. రిజిస్ట్రేషన్ వద్ద పేద్ద సమోదు రోగులను అధికంగా ఉండడం చూసి రోజుకు ఎంతమంది ఓపి, ఐపి పేషెంట్లు ఉంటున్నారని అక్కడి కంప్యూటర్ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 1 నుంచి జిల్లా ఆస్పత్రి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటి వరకు 2 వేలకు పైగా వైద్య సేవలు పొందినట్లు ఆపరేటర్లు కంప్యూటర్ ద్వారా రోగుల సంఖ్య వివరాలను కలెక్టర్ కు చూపించారు. రోగులు, వారి బంధువులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎక్స్ రే, కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్ విభాగాన్ని ఆమె పరిశీలించారు. వాటితో పాటు ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాన్ని చూశారు. ఇంకా ఏమైనా అవసరమైతే ఇండెంట్ ఇవ్వాలన్నారు. మూడో అంతస్తులో ఉన్న నాలుగు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. వివరాల ఆస్పత్రి వెనుక భాగంలో ఎం సి హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ నిర్మాణం కోసం కొనసాగుతున్న భూమి చదును పనులను, అవతలి వైపు జరుగుతున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

## భీమవరంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



సత్తుపల్లి /వేంసూరు జూన్ 10 (ప్రుదయం ప్రతినిధి ) మండల పరిధిలోని భీమవరం గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కమల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కమల మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండా పిల్లలకు అంగన్వాడి కేంద్రాలకు పంపాలని, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని సూచించారు. అదేవిధంగా పౌష్టికాహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని, కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిని రాధా శాంతా కుమారి పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తలేరు





జన్నారం, జూన్ 9(ప్రుదయం విలేకరి) అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అంబేద్కర్ సంఘం ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి తొటు సంజీవ్ అన్నారు.సోమవారం రోజున స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి ఉండి ఇల్లు కట్టుకునే స్తోమత లేనివారికి ఇల్లు కేటాయిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ బురదలో పోసిన పన్నీరే అయిందని అన్నారు.మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన ఎల్లం మల్లేష్ కు అన్ని అర్హతలు ఉన్న ఇల్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మోసం చేశారన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే బొజ్జు,మంచిర్యాల జిల్లా కలెక్టర్ , తాసిల్దార్ ,ఎంపీడీవో లకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు.ఇండ్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా మల్లేష్ కు అర్హత ఉందని చెప్పినా మంత్రి సిఫారసును సైతం లెక్కచేయడం లేదని అన్నారు.ఇప్పటికైనా స్పందించి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు.లేనియెడల ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానంటే చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎల్లం మల్లేష్ పాల్గొన్నారు.

## నేడు మెటుపల్లి లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక...

మెట్ పల్లి ఆపరేషన్ ఏడిఈ దురిశెట్టి మనోహర్

మెట్ పల్లి జూన్ 10 (ప్రుదయం విలేకరి) మెట్ పల్లి లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక రెండవ సిజిఆర్ఎఫ్ నిజామాబాద్ లోకల్ కోర్టును ఈ నెల 11న బుధవారం 33/11కేవీ ఉపకేంద్రం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మెట్ పల్లి ఆపరేషన్ ఏడిఈ దురిశెట్టి మనోహర్ తెలిపారు ఈ మేరకు ఏడిఈ మనోహర్ మాట్లాడుతూ లోకల్ కోర్టులో మెట్ పల్లి ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధి మెట్ పల్లి రూరల్ మెట్ పల్లి టౌన్ -1, మెట్ పల్లి టౌన్ -2 సెక్షన్ల కు చెందిన వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు సమస్యలు దాఖలు చేసుకొనే వీలు ఉందన్నారు ఈ వేదికలో సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టు చైర్ పర్సన్ ఎరుకల నారాయణ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ మెంబర్ అకౌంట్స్ కిషన్ నాల్గవ సభ్యులు మరిపెల్లి రాజాగౌడ్ పాల్గొంటారన్నారు లోకల్ కోర్టు ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వుంటుందని తెలిపారు ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ మెట్ పల్లి ఏడిఈ దురిశెట్టి మనోహర్ సూచించారు

## ఎల్వోసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జూన్09(ప్రుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ మండలం పోతన్‌పల్లి(ఆర్) గ్రామానికి చెందిన నాయకుని బాలయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన ఆరోగ్య ఖర్చుల కోసం ఎల్వోసి ద్వారా మంజూరైన రూ. 1,50,000 చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి (సీడీసీ మాజీ చైర్మన్) తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట...



కోరుట్ల జూన్ 10 (ప్రుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం సిరికొండ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులకు చేయడం జరుగుతుందని నాణ్యమైన విద్య మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్ విష్ణు విజయ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## బడి ఈడు పిల్లలందరూ బడికి రావాలి,

-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి,
-ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ స్థాయిలో విద్య,
-ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం,
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జూన్ 10(ప్రుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తెల్కపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయాలని తల్లిదండ్రులను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ..... ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్స్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. అంతకుముందు%""%.. మండలానికి సరిపడా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందాయా అని మండల విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా నోట్ పుస్తకాలను సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలల పునః ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండలంలో ఎక్కడైనా శిథిల వ్యవస్థలో ఉన్న భవనాల్లో తరగతులు నిర్వహించొద్దని మండల విద్యాధికారికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట పరిక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## దమ్మపేట ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



దమ్మపేట జూన్09(ప్రుదయం ప్రతినిధి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు నల్లపు శివకుమార్ ఆధ్వర్యంలో జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి జూన్ 9వ తేదీ హిందూ సామ్రాజ్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం దమ్మపేట శ్రీ మత్తి భక్తాంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శివాజీ మహారాజు హిందూ రాజ్యస్థాపనకై అహర్నిశలు శ్రమించిన కార్యదీక్షుడు అన్నారు. శివాజీ మహారాజు లో దేశభక్తి, దైవభక్తి సమ్మిళతముల్లె హిందూధర్మ రక్షకుడిగా, యుద్ధశిక్షణలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ మహారాజు భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు అని. 27 ఏళ్ళపాటు మొత్తం 272 యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజీ మహారాజు. కొండలపైన ఆ రోజుల్లోనే ఉన్నత సాంకేతిక విలువలతో శత్రు దుర్భేద్యమైన దాదాపు 300 కోటలను నిర్మింపచేయడంలో, శక్తివంతమైన నావికాదళాన్ని నిర్మించడంలో ప్రపంచ ఖ్యాతి పొందాడు. శివాజీ మహారాజు మరణం తర్వాత కొడుకు శంభాజీ రాజ్యాన్ని చేపట్టి మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొని పరిపాలించాడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ సభ్యులు అప్పారావు, దారా నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉడతనేని విశ్వేశ్వరరావు, పానకాల సత్యనారాయణ, పాసుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా మాధవరావు, కందిమళ్ళ సాంబశివరావు, పల్లపు వెంకీ, దొడ్డా సతీష్ తదితరులు పాల్గొన్నారు

## తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి 70 వేల విరాళం

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ జూన్ 10 (ప్రు దయం ప్రతినిధి)మండల పరిధిలోని నగారాగడ్డ తండాలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికిఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ఈ% టాస్క్ సి..ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. 70,000/- (డెబ్బై వేల)తో వెెటిరియల్ (స్టీల్ %ఈ%సిమెంట్) అందజేశారుతండావాసులు,దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తండా వాసులు కోరిన వెంటనే రాఘవేందర్ రెడ్డి ఇచ్చినహామీ మేరకు మంగళవారం మెటీరియల్ అందజేసిని తుల్జాభవాని దేవాలయానికి నిర్మాణానికి తనవంతు తోడ్పాటును అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు, తుల్జభవాని ఆశీస్సులతో ఇలాగే గొప్ప గొప్ప కార్యక్రమాలతో ముందుకు సాగాలని,వారికి కూడా మేము ఎల్లప్పుడు తోడుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో...సర్పంచ్ దశరథ్,సీనియర్ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు లాలు, లక్ష్మినంద్యా, పుల్సింగ్, రామోజీ, రాములు, ఉదయ్, రెడ్యా, బిక్షపతి, రామ్ లక్ష్మణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుండి పొగలు

జనగామ, జూన్09(ప్రుదయం ప్రతినిధి): గీసుగొండ మండలంలోని కొమ్మాల స్టేజ్ వద్ద యూనియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న కరెంట్ ట్రాన్స్ఫార్మర్ లో నుండి గత వారం రోజులుగా పొగలు రావడంతో స్థానికులు ఎప్పుడు పేలుతుందోనని భయపడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని చుట్టుపక్కల వాళ్ళు వాపోతున్నారు.

## బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ర్యాలీ

ములుగు, జూన్09(ప్రుదయం ప్రతినిధి): జనగామ జిల్లా పాలకుర్తి మండలం బడిబాటలో భాగంగా. మంగళవారం రోజున ఎంపీపీఎస్ పెద్దతండా విద్యార్థులతో ర్యాలీలో హెడ్ మాస్టర్ శేషగిరిరావు, ఈ పాధ్యాయులు అనిల్, నవీన్,అశ్విని, సునీత, అంగన్వాడీ టీచర్లు సరోజ, మీనా, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని వినియోగించుకోవాలని కోరారు.

## పోతిరెడ్డిపల్లిలో భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సు

సంగారెడ్డి, జూన్09(ప్రుదయం ప్రతినిధి): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్న శంకర్ రెడ్డి అన్నారు. పోతిరెడ్డిపల్లి రైతు వేదిక వద్ద భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలను అధికారుల వద్దకు తీసుకొచ్చారు. సత్వరమే భూ సమస్యలకు కృషి చేస్తామని తహశీల్దార్ జయరామ్ నాయక్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది జీతాలు చెల్లించాలి

**– సీఎంకు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ వినతి**



హైదరాబాద్, జూన్ 10 (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది జీతాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జానో జాగో(ముస్లింల అభివృద్ధి వేదిక) సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ మంగళవారం కోరారు. ఈ స్కూళ్లలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు రాక రెండు నెలలు ముగిసి మూడో నెల సమీపిస్తోందని ఆయన తెలిపారు. దీంతో ఈ స్కూళ్లలో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆయన వెల్లడించారు. జీతాలు రాక సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీని ప్రభావం విద్యార్థులపై కూడా పడే ప్రమాదముందని సయ్యద్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ ఇవ్వాల్సిన పెండింగ్ జీతాలను వెంటనే మంజూరు చేసి పేద విద్యార్థులు చదివే మైనార్టీ గురుకులాలను మరింత పట్టిష్టంగా చేయాల్సిన అవసరముందన్నారు.

పేద మైనార్టీ విద్యార్థులకు వరంగా మారిన మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను మరింత పట్టిష్టంచేసి నాణ్యమైన విద్యను అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు దూరం - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరువు మండలం, రుద్రారం జూన్10వుదయం ప్రతినిధి): నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. పటాన్చెరువు మండలం, రుద్రారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. జూన్ 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# భూభారతి "రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 10, (వుదయం ప్రతినిధి):వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య పాల్గొన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి ద్వారా తలెత్తిన భూ సమస్యలను పరిష్కరించడం కోసం రైతుల నుండి రెవెన్యూ అధికారులను ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను త్వరలోనే పరిష్కరించి రైతుల సమస్యలను భూభారతి చట్టం ద్వారా తీర్చడం కోసమే ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రఫీ, జూనియర్ అసిస్టెంట్ బెల్లి సుధాకర్ ,గ్రామ కార్యదర్శి నరేందర్, గరిగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అసత్య వార్తలను ఖండించిన "అన్నెబోయిన సుధాకర్"



తుంగతుర్తి/ శాలిగౌరారం జూన్10వుదయం ప్రతినిధి): తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పై వచ్చిన వార్తలలో నిజం లేదని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. మంగళవారం రోజు శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ…నికాసైన ఉద్యమకారుడు, సాదాసీదా జీవనం గడిపే మందుల సామేల్ పైన వస్తున్న వార్తలలో నిజం లేదని, రాజకీయంగా అనుగదొక్కేందుకు ఎమ్మెల్యే పైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ఇసుక దందా చేస్తున్నారని ఎమ్మెల్యే పైన ఆరోపణలు చేయడం సరికాదని, ప్రభుత్వ అనుమతితో టీఎస్ఎండిసి పర్మిషన్తో ఇసుక రవాణా జరుగుతుందని, దీంతో ఎమ్మెల్యేకి ఎటువంటి సంబంధం లేదని, ఆరోపణలు చేసే వ్యక్తులు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు. మందుల సామేలు పైన నిరాధారమైన ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఊరుకోరని వారికి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, జిల్లా నాయకుడు గూని వెంకటయ్య, అల్లి సైదులు, దేవేందర్, పెరురమాండ్ల నరేష్, బొల్లి కొండ గణేష్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వినతి పత్రం..

**వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు**



రాయపర్తి జూన్ 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి నీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కలిసి దళిత కాలనీలో కమ్యూనిటి హాల్ ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు వెంటనే స్పందించి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గబ్బెట బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో, స్థానిక శాసనసభ్యులు సహకారం తో జిల్లా లో ఉండే దళిత సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని చెప్పడం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు గబ్బెట బాబు తెలిపారు.

# తపస్ బడిబాట ప్రచార రథాన్ని ప్రారంభించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ జూన్10 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలని అవగాహన కల్పించడం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బడిబాట ప్రచార రతాన్ని కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులను పటిష్టం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని సూచించారు.

ప్రభుత్వ బడి ప్రచార రథం ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు గుంపు బాల్రాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ, సెక్టోరియల్ అధికారులు నాగార్జున రెడ్డి, రాజేంద్ర కుమార్, యాదయ్య,జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు బాలాజీ, బాలకిష్టప్ప, అనిల్ గౌడ్, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, తపస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య, సీతారాములు, గురునాథ్ రెడ్డి,

శ్రీనివాస్, చిన్న నరసింహులు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల శానిటేషన్ వర్కర్లకు మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం



శాయంపేట జూన్10వుదయం ప్రతినిధి): శాయంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు శుభ్రత, హైజిన్ మరియు పారిశుధ్యం పై మండల విద్యాశాఖ అధికారి గారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ వేల్పుల రమేష్ గారు శిక్షణలో శుభ్రత & హైజిన్ ప్రాముఖ్యతను, టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి గూర్చి బీ గ్లౌస్ ,మాస్క్ వంటి రక్షణ సామాగ్రి గూర్చి బీవాడాల్సిన క్లీనింగ్ పదార్థాల గూర్చి బీ బ్రష్లు, మాపుల వంటి పరికరాల వాడకం గూర్చి తెలియజేశారు

పరిశుభ్రతను జోన్ టాయిలెట్ శుభ్రత డిస్ ఇన్ఫెక్షన్ వాసన నివారణ గూర్చిజోన్ ఫర్నిచర్ మరియు గోడల శుభ్రత గాజు స్టీల్ మచ్చల తొలగింపు గూర్చిజోన్ బాహ్య ప్రదేశాలు మెట్లు క్యారిడార్లు పరిశుభ్రత డస్ట్ బిన్ ల గూర్చిబడి ఆవరణలో తోటలో చెట్లు మొక్కల శుభ్రత చెత్త తొలగింపు మొక్కల పెంపకం గూర్చి తెలియజేశారు .అంతే కాకుండా పై నాలుగు జోన్లలో ఏ విధంగా శుభ్రపరచాలో అభ్యాసం చేయించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి గారు పాఠశాలలను సొంత ఇంటి లాగా పాఠశాల విద్యార్థులను సొంత పిల్లల వలె భావించి మన ఇల్లును ఎంత శుభ్రంగా ఉంచుకునే ప్రయత్నం చేస్తామో పాఠశాలలను కూడా అలా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలియజేశారు. పరిశుభ్రమైన ,ఆరోగ్యకరమైన వాతావరణంలో పిల్లలు బాగా నేర్చుకోగలుగుతారని ,మరియు శిక్షణకు సంబంధించిన పలు సూచనలు అందజేశారు.

# పాకాల పరిశీర ప్రాంతాలను సుందరవణంగా తీర్చిదిద్దాలి.

*పాకాల పరిశీర ప్రాంతాల్లో పర్యావరణాన్ని కాపాడాలి.*
*పాకాల అందచందాలు చూడదానికి పర్యటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలి.*
*పాకాల ఎకో టూరిజంగా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు తయారు చేయాలి.*
*జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.*



ఖానా పూరజూన్10వుదయం ప్రతినిధి): పాకాల పరిసర ప్రాంతాలను పర్యటకులు ఆకర్షించే విధంగా సుందరవణంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. ప్రపంచంలో పేరు ప్రతి చలి గాయించిన కాలుష్య రైత సరస్సులో పాకాల సరస్సు ఒకటని తెలుపుతూ మంగళవారం పాకాల పరిసర ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి పాకాల అభివృద్ధి చేయడానికి పాకాల ఎకో టూరిజంగా అభివృద్ధి చేయడానికి సంబంధిత ప్రతిపాదనను సిద్ధం చేయాలని డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాకాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పాకాల పరిసర ప్రాంతాల్లోని గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రెక్కింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ, పర్యటరులకు అనువైన ప్రాంతంగా పాకాల పరిసర ప్రాంతాలను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సరస్సులో బోటింగ్ చేస్తూ ఫారెస్ట్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవికిరణ్, డిఆర్ఓ రీణ ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం... ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్ 10 ,(వుదయం ప్రతిని): రైతుల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం రోజు తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలంలో ఉన్న మధ్యతరహా ప్రాజెక్టు నుండి రైతుల వ్యవసాయ పనుల కోసం నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ సత్యనారాయణ, చామల వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగె నరసింహా, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, భూపతి అంజయ్య, గూని వెంకటయ్య, వేముల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ఫిల్టర్ల ధ్వంసం

జహీరాబాద్, జూన్09వుదయం ప్రతినిధి):: కంది మండలం బ్యాతోల్, చిద్రుప్ప గ్రామాల్లో అక్రమ ఇసుక ఫిల్టర్లను రెవెన్యూ, పోలీసు అధికారులు మంగళవారం కూల్చివేశారు. తహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఇసుక ఫిల్టర్లను తొలగించారు. తహశీల్దార్ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుక కృత్రిమంగా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 వరకు బియ్యం పంపిణీ

మంచిర్యాల, జూన్ 10(ఎ.ఎం.ఎస్): రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్నబియ్యం పంపిణీ చేస్తుందని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం తెలిపారు. జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యం చౌక ధరల దుకాణాల నుంచి ఈనెల 30 వరకు పొందవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఇప్పటివరకు 87,552 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశామని వెల్లడించారు.

# కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

చెన్నూరు, జూన్ 10(ఎ.ఎం.ఎస్): రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది.

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మంగళవారం కవ్వాల్ హాస్టల్ తండ గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# పది పరీక్షకు 49 మంది గైర్హాజరు

ఆసిఫాబాద్, జూన్ 10(ఎ.ఎం.ఎస్): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలకు 49 మంది గైరాజరయ్యారని డిఈఓ యాదయ్య తెలిపారు. సామాన్య శాస్త్రం పరీక్షకు 177 మందికి గాను 88 మంది హాజరయ్యారని వెల్లడించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు

# 100 కార్యాచరణ ప్రణాళిక అవగాహన సదస్సు :బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్




వరంగల్ ఈస్ట్ జూన్ 10 ( వుదయం ప్రతినిధి) ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో ఈ రోజు భూభారతి కార్యక్రమంలో 100 కార్యచరణ ప్రణాళిక భాగంగా అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయటం జరిగింది. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం సీజన్ వ్యాధుల గురించి తెలియజేస్తూ ప్లాస్టిక్ కవర్స్ వాడటం వలన వచ్చే ప్రమాదకరమైన వ్యాధుల గురించి స్థానిక 38 డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రజలు ప్రతి ఒక్కరు ఈ 100 రోజుల కార్యక్రమం భాగంగా కమీషనర్ ,మేయర్ , సీఎంహెచ్వో ,ఎమ్ హెచ్ ఓ చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సహకరించాలని స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో శానిట ఇన్స్పెక్టర్ రవిరాజ్, జవాన్లు కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీ సీట్లకు ప్రవేశాలు

హుస్నాబాద్ జూన్10వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 3, వ తరగతి నుండి, 10 వ తరగతి వరకు ఖాళీ సీట్లకు ఇంగ్లీష్ మీడియంలో ఖాళీ సీట్లకు ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకారిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు పూసాల (శ్రీనాథ్ తెలిపారు,8, వ తరగతి (15) 9, వ తరగతిలో (10) సీట్లు ఉన్నాయాని అసక్త గల విద్యార్దులు నేరుగా పాఠశాలలో దరఖాస్తు (ఎస్టీ) వారు చేసుకోవాలని తెలిపారు , అధిక సంఖ్యలో సీట్లు ఉన్నాయని, SC, BC , లకు పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్నాయని, కావున విద్యార్థులు త్వరిగతిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలోని 3, వతరగతి (20) 4, వతరగతి (15)

5 వ తరగతి (20) 6 వ తరగతి (15) 7, వతరగతి... కాళీ ఉన్నాయని ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు,

# రంగిశెట్టి బ్రమ్మయ్య రంగిశెట్టి శోకనాద్రి గార్లను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు.



మధిర జూన్10వుదయం ప్రతినిధి): మధిర మండలం దేశినేనిపాలెం గ్రామం నందు స్వాతంత్ర సమరయోధులు రంగిశెట్టి బ్రమ్మయ్య,రంగిశెట్టి శోకనాద్రి గార్లను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ మధిర టౌన్ పార్టీ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు,మధిర మున్సిపాలిటీ కో ఓప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు, వినాయక గుడి మాజీ చైర్మన్ బాణాల శంకర చారి, ఆది నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# కరీంనగర్ - జమ్మికుంట రహదారిపై లారీ డ్రైవర్లు ధర్నా

కరీంనగర్, జూన్09వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ టీజీఎండిసి ఆధ్వర్యంలో ఇసుక సరఫరా జరుగుతోంది. ఇటీవల కరీంనగర్లో ఎక్కువ పరిమితితో ఇసుక క్వారీలు మంజూరు చేశాయి. ప్రభుత్వ ఆదాయం పెంచాలని యత్నంలో, ఒక్కో క్వారికి ఎక్కువ క్వాంటిటీలను కేటాయించడం వల్ల కాంట్రాక్టర్లు లోడ్ చేయడంలో ఇబ్బంది పడుతున్నారు. మూడు రోజులుగా తిండి, నీరు లేక లారీ డ్రైవర్లు రోడ్డెక్కి నిరసనకు దిగారు.

# నిరంతరం నిస్వార్థంగా శ్రమించే శ్రామికుడికి దక్కిన అరుదైన గౌరవం



జయశంకర్ భూపాలపల్లి జూన్ 10(వుదయం ప్రతినిధి) నిస్వార్థంగా నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పోరాడే శ్రామికుడు శ్రీను బాబుకు కాంగ్రెస్ పార్టీలో అరుదైన గౌరవం దక్కిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవెల్లి విలాస్ రావు, కట్కూ0 అశోక్, మంచినీళ్ల దుర్గయ్య, సోహెల్ ఖాన్ లు అన్నారు మంగళవారం వారు వుదయం మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు తండ్రి దిగవంతనేత శ్రీపాద రావు ఆశయ సాధన కోసం అన్న శ్రీధర్ బాబు అడుగుజాడల్లో నడుస్తూ నిస్వార్థంగా నిరంతరం ప్రజా సేవ చేస్తూ ఎలాంటి పదవులు ఆశించకుండా మంథని నియోజకవర్గంలోని ప్రజలకు అందిస్తున్న సేవలను కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీను బాబును నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో అరుదైన గౌరవం దక్కిందని అన్నారు శీను బాబు నియమకంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు మంథని ప్రాంత యూత్ ఐకాన్ అయినా శ్రీను బాబు తెలంగాణ ప్రదేశ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియామకం అవ్వడంతో రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గంలో యువత మరింత ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మహాదేవపూర్ మండలంలో పర్యటన.?



జయశంకర్ భూపాలపల్లి జూన్ 10(వుదయం ప్రతినిధి) నేడు(బుధవారం) పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మహాదేవపూర్ మండలంలో పర్యటిస్తున్నట్లు తెలిసింది గత మూడు రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి మేడిగడ్డ గోదావరిలో గల్లంతై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యాన్ని కల్పిస్తూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున తన వంతు సహాయం చేస్తూ సీఎం దృష్టికి తీసుకువెళ్లి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా కృషి చేస్తారని తెలిసింది.?

# మధిరలో జూలై 19, 20 తేదీలలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి



మధిర, జూన్ 10 (వుదయం ప్రతినిధి): మధిరలో జూలై 19, 20 తేదీల్లో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి పిలుపునిచ్చారు. మంగళవారం మధిరలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన మధిర రిక్రియేషన్ క్లబ్ నందు జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పాల్గొంటారని తెలియజేశారు. సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదని అన్నారు. ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది వీర కిషోరాలు అమరులై నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదన్నారు. మన ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు భూములు పంచిపెట్టి వ్యవసాయ కూలీలు రైతాంగ పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ దని కొనియాడారు. పేద ,మధ్యతరగతి ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని,భవిష్యత్తు కార్యచరణను రూపొందించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేసేందుకు ఈ జిల్లా మహాసభలు వేదిక కానున్నది అన్నారు. మహాసభల్లో సీపీఐ చేపట్టినకార్యక్రమాలసమీక్షించుకోవడంతో పాటు భవిష్యత్ పోరాటాల కార్యచరణ ప్రణాళిక రూపకల్పన చేయనున్నట్లు తెలియజేశారు. 14న స్థానిక రిక్రియేషన్ క్లబ్ నందు ఉదయం 10 గంటలకు జరిగే జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశానికి పార్టీ శ్రేణులు, అభిమానులు, వామపక్ష కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. ఈ సమావేశం లో సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండల్ రావు, జిల్లాసమితి సభ్యులు ఎం ఏ రహీమ్,పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్,చావా మురళి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# నాగుల సారయ్యా భౌతిక కాయానికి పూలమాల వేసిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి జూన్ 10 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగుల సారయ్య అనారోగ్యం తో మరణించగా వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, సుధాకర్, చందు రామ్, చిన్నాల ఉప్పలయ్య, ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, రాజు యాదవ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

## సాదిరెడ్డిపెల్లి, కోనాపూర్ లో 5 వ రోజు బడి బాట కార్యక్రమం



కొత్తగూడ (వుదయం ప్రతినిధి ):బడిబాట కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు జడ్పీహెచ్ఎస్. పోగులపల్లి ఉపాధ్యాయ బృందం నెల్లుట్ల భాస్కర్ ఆధ్వర్యంలో సాదిరెడ్డిపల్లి,కోనాపూర్ గ్రామాలను సందర్శించి ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేరే విధంగా గ్రామ పెద్దలతో కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రవేశాలను నమోదు చేసుకోవడం జరిగింది . ప్రభుత్వ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వాడుకొని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకోవడం ద్వారా నాణ్యమైన విద్యను పొందడం జరుగుతుందని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నెలుట్ల.భాస్కర్ ,ఎన్ .సుమన్ డి. సుధాకర్, ఏం .రాజ్ కుమార్, ఎండి పాషా మీయ,వి. నరసయ్య, ఏ వసంత, జే .జిమ్మేలాల్, ఏం. సూరయ్య, సిహెచ్ . బేబీ బి.శ్రీలత, వి. మాధవి మరియు శ్రీ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులకు భూమి పూజ...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 40వ వార్డులో టుఫీడ్ నిధులు 20లక్షలతో బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేపట్టిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఇందులో భాగంగా ముందుగా హనుమాన్ ఆలయంలో హనుమంతుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 40వ వార్డులో అభివృద్ధి పనులకు 2కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగింది 60 లక్షల పనులు జరుగుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు పట్టణ పారిశుధ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉందన్నారు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని జగిత్యాల అభివృద్ధికి 70 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం 34 కోట్లు మంజూరు కాగా పనులు పూర్తి అయ్యాయన్నారు డబల్ బెడ్ రూం కాలనీలో విద్య వైద్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి అత్యున్నతమైనదన్నారు విద్య వైద్యానికి హబ్ గా నేడు జగిత్యాల మారిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ని కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని జగిత్యాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ శివ కేసరి బాబు ఓరుగంటి నగేష్ కొత్త ప్రతాప్ డిఈ నాగేశ్వర్ ఏఈ శరన్ మున్సిపల్ సిబ్బంది వార్డు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ ఎస్ నేతలు



రాయపర్తి జూన్ 10 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, ఎండీ అక్బర్, పెండ్లి సుధాకర్ రెడ్డి, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, ఉబ్బని కిషోర్, ఉబ్బని మధు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సమస్యలను సద్వినియోగం చేసుకోవాలీ

## డివిజన్ రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి..



రాయపర్తి జూన్ 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతులకు భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డితెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు తహసిల్దార్ ఏం శ్రీనివాస్ , డిప్యూటీ తాసిల్దార్ జి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. రైతులు ఎదుర్కొంటున్న పట్టాదారు పాస్ పుస్తకాల ఇతర సమస్యల పరిష్కారం కోసం చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి లు కొయ్యాడ చంద్రమోహన్, టి సంధ్యారాణి, మండల సర్వేర్ వీరస్వామి, వెంకటేష్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు.

## తడి పొడి చెత్త పై అవగాహన...





కోరుట్ల జూన్ 10 (వుదయం ప్రతినిధి) తడి పొడి హానికరమైన చెత్త సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన సదస్సు ను మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో 100 ప్రణాళికలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణ ప్రజలకి మున్సిపల్ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త హోమ్ కంపోస్టింగ్ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఐఈసి కార్యాచరణలో భాగంగా ఇంటింటికి పోస్టర్లు ను అంటించారు పలు వార్డులలో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ లో పూడిక తీయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందన్నారు పొడి చెత్తను డిఆర్సిసి సెంటర్ కు తరలిస్తామని తెలిపారు కావున పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి హానికార చెత్తలు గా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈకార్యక్రమంలో మున్సిపల్ మెప్మా టిఎంసి శ్రీరామ్ గౌడ్ సిఓ లు వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మీకోసం పనిచేస్తున్న అండగా ఉండండి

## పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి





నారాయణపేట టౌన్ జూన్10 (వుదయం ప్రతినిధి) నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనే హోదాను పక్కనపెట్టి మీకోసం ఓ సేవకురాలిగా పనిచేస్తున్నానని,మీరందరు నన్ను ఆశీర్వదిస్తూ,నాకు అండగా నిలవాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం నారాయణపేట ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట పట్టణం,మండలానికి చెందిన సుమారు 200 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వార్డులో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించే బాధ్యత నాదన్నారు. పేద ధనిక తేడా లేకుండా నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. వీటితోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. గత 10 ఏళ్లలో గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయలేదన్నారు. మన నియోజకవర్గంలో 200 కోట్ల రూ.లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉద్దేశంతో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం అయిందని ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జరుగుతున్న అభివృద్ధిని అందరికీ తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్రరావు, తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్,ఆర్టివో బోర్డ్ మెంబర్ పోషల్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్,మహేష్,సతీష్ గౌడ్, వెంకు,మహిమూద్ ఖురేషి,యూసఫ్ తాజ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు





కోరుట్ల జూన్ 10 (వుదయం ప్రతినిధి) వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం దుంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు నాయకులు ఆకుల సంతోష్ తీగల నరేష్ రెడ్డి ఎండి మొయినోద్దీన్ ఎంపీడీఓ శంకర్ ఏఈ శ్రీయ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ముగ్గులు పోయడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంతోషంతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస కు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆకుల పెద్ద గంగిరెడ్డి తీగల రాజారెడ్డి పాలేపు రాజేందర్ నక్క శ్రవణ్ నక్క రాజేశం మెట్ దండిక స్వామి లబ్ధిదారులు బాసరపు సుశీల బాసరపు లక్ష్మీ బర్ల లక్ష్మి గోరుమంతుల గంగరాజు తదితరులు పాల్గొన్నారు

# కలమ్మ కుటుంబాన్ని మాజీ ఎంపీపీ రాంబాబు పరామర్శ



రాయపర్తి జూన్ 10 (వుదయం ప్రతినిధి ): మండలం ఉకల్ గ్రామంలోని ఎస్సీ కాలనీ చెందిన కందుకూరి మురళి భార్య కందుకూరి కలమ్మ గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకొని మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారూ. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కందుకూరి సుభద్ర శంకర్ దళిత రత్న పోలేపాక బిక్షపతి, కందుకూరు రవి, గొల్లపల్లి సదా శ్రీను గిద్ద వెంకన్న మంద నరసయ్య కందుకూరు వెంకటయ్య కందుకూరు యాకయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను సందర్శించి పరిశీలించిన ఎంపీటీవో కృష్ణయ్య



ఊర్కొండ న్యూస్ 10 వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఈరోజు ఈరోజు రాంరెడ్డిపల్లి, జగబోయినపల్లి, బొమ్మరాసిపల్లి, బాల్యలోక్యతాండా గ్రామాల్లోని నర్సరీలను సందర్శించి ఈ సంవత్సరం వర్షాకాలంలో వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటుటకు ప్రణాళికలు తయారు చేసిన ప్రకారం షిఫ్టింగ్, గ్రేడింగ్ చేసుకొనుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్ కు ఆదేశములు జారీ చేయడం జరిగింది. ఈ సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఏపీఓ, శ్రీ కిరణ్ కుమార్, శ్రీనివాసులు, మహేష్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఎంపీడీఓ ఊర్కొండ

# ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు పంపిణీ చేసిన జి ఎం ఆర్

సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్

-విద్యార్థులు స్థిరమైన లక్ష్యసాధన కోసం చదవాలి

-విద్యార్థులు ఇష్టంతో చదవాలి

-తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలి





పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఏడు సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహించడం చాలా గొప్ప విషయం. ఈ సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు చేతుల మీద తొమ్మిది లక్షల నగదు పంపిణీ- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు నగదు పంపిణీ పురస్కారం కార్యక్రమం జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరతోష్ పంకజ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థులు స్థిరమైన లక్ష్యాల కోసం చదవాలన్నారు. ఏడు సంవత్సరాలుగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతిలో ర్యాంకులు పొందిన విద్యార్థులకు 9 లక్షల రూపాయలు పంపిణీ చేయడంతో విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల పరాఅపజయాల్లో తల్లిదండ్రులు తోడుండాలన్నారు. కలెక్టర్ ఇంటర్మీడియట్ లో చదువుకున్న విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు.తనకు పదవ తరగతిలో 566 మార్కులతో రెండో ర్యాంకు వచ్చిందని, ఇంటర్లో ఎంపీసీ తీసుకున్నానని,ఇంటర్మీడియట్ కోసం హైదరాబాద్ హాస్టల్లో ఉండి ఐఐటీ కోసం ప్రిపేర్ అయ్యానని తన డ్రీమ్ ఐఐటీ అని, పదవ తరగతి అనంతరం ఇంటి నుండి వచ్చి హాస్టల్లో ఉన్నప్పుడు చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ మిగతా విద్యార్థులను చూసి స్ఫూర్తి పొందానని తెలిపారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా ఎక్కడెక్కడ నుండో వచ్చి చదువుకుంటున్నారు నేను వారితో పోటీ పడగలనా అని సందేహంగా ఉండేది అని అన్నారు. లక్ష్యం కోసం రెండు సంవత్సరాలు కష్టపడి చదివి 983 ర్యాంకుతో ఐఐటీ ఢిల్లీలో తన సీటు వచ్చిందని తెలిపారు. తను ఐఏఎస్ కోసం చదువుతున్నప్పుడు మొదటి ప్రయత్నంలో ఐఏఎస్ రాలేదని,162 ర్యాంకుతో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ వచ్చిందన్నారు. మొదటి ప్రయత్నం అప్పుడు రాలేకపోవడంతో చాలా నిరాశ పొందానని వారం రోజులు బాధపడ్డాను అని మళ్లీ టైం వేస్ట్ చేయకుండా రెండవసారి ప్రయత్నం చేశానన్నారు. రెండో ప్రయత్నంలో కూడా ఐఏఎస్ రాలేదని 213 ర్యాంక్ తో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ వచ్చిందన్నారు. అప్పుడు నిరాశ చెందకుండా ఐఏఎస్ పరీక్ష లోఎలాంటి తప్పులు చేస్తున్నానో తెలుసుకొని చాలా కష్టపడి చదివి 65వ ర్యాంకుతో ఐఏఎస్ సాధించాలని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్ర , దేశ స్థాయిలో సేవలు నిమిత్తం రాసే పరీక్షలకు రెండు మూడు సంవత్సరాల టైం పడుతుందని దాన్ని ఓపిగ్గా ఉండి చదివితేనే లక్ష్యం సాధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎప్పుడు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతికూల నిర్ణయాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతున్నప్పుడు చాలా సమస్యలు వస్తాయని వ్యక్తిగత, కుటుంబ సమస్యలను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. తను, విద్యార్థులను అడిగితే, విద్యార్థులు ఎయిర్ ఫోర్స్ లో, లాయర్లుగా, ఐఏఎస్ , ఐపీఎస్, ఇంకా ఉన్నత లక్ష్యాల గురించి చెప్తారన్నారు. విద్యార్థులు ఇంకా స్ఫూర్తి పొందాలన్నారు. సంగారెడ్డి జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినందుకు సంతోషంగా ఉందని, విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 30 కోట్లతో మరమ్మతులు చేశామన్నారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని ప్రతి నెల 70 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు పిల్లల్ని దత్తత తీసుకొని చదివించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈవిద్య సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకు రావాలని ఆ విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. మొదటి బహుమతి 3000, ద్వితీయ బహుమతి 2000, తృతీయ బహుమతి వెయ్యి రూపాయలు, దాదాపు 450 మంది విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు , ప్రభుత్వ , ప్రయివేట్ ఉపాధ్యాయులు , విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు .

# రైతులు ముందస్తుగా వరి నాట్లు వేసుకుంటే అకాల వర్షాల బారి నుండి రక్షించుకోవచ్చు.

రైతులు మేలైన వరి విత్తనాలను ఎంపిక చేసుకోవాలి.

రైతుల కోరిక మేరకు జులై 1న పాకాల సరస్సు నీటి విడుదలకు ఏర్పాట్లు పూర్తి.

రైతులు కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలి.

రైతులు నేల స్వభావాన్ని బట్టి పంటల ఎంపిక చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ సత్య శారద.

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



ఖానాపురం జూన్ 10 (వుదయం ప్రతినిధి) ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులు ముందస్తుగా వరి నార్లు పోసుకొని పంటలు సాగు చేసుకుంటే అకాల వర్షాల భారి నుండి సురక్షితంగా పంటలను కాపాడుకోవచ్చని రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లదని జిల్లా కలెక్టర్ సత్య శారద, నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ ప్రాంతా రైసాంగానికి తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యే, శాస్త్రవేత్తలు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు పంటలు సాగు చేయడంలో వెనుకబడి ఉండడంతో వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల పంటలు తీరా చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడంతో రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని తెలుపుతూ, ఇలాంటి పరిస్థితులు రైతులకు ఎదురుకాకుండా ఉండడానికి ఈ ప్రాంతంలోని వానాకాలం, యాసంగిలో ముందస్తుగా వరి నార్లు పోసుకొని పంటలు సాగు చేసుకుంటే అకాల వర్షాల బారి నుండి పంటలను రక్షించుకోవచ్చునని రైతులకు తెలుపుతూ, రైతులు మేలైన వరి విత్తనాలను ఎంపిక చేసుకుని రైతుల నేల స్వభావాన్ని బట్టి విత్తనాలు ఎంపిక చేసుకుని సాగు చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందవచ్చునని తెలుపుతూ, పంట పొలాలలో కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని తెలుసు కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువ వాడడంతో నేల స్వభావం మారి సౌడు నేలగా మారిపోయి దిగుబడి తగ్గిపోతుందని రైతులకు తెలిపారు. ఈ ప్రాంత రైతులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా పంట పొలాలు సాగు చేసుకోవాలని తెలుపుతూ, రైతుల అభ్యర్థన మేరకు జులై 1వ తారీఖున నీటిని విడుదల చేసి పంట పొలాలకు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తెలుపుతూ 2040 సంవత్సరం నాటికి వ్యవసాయంలో 250 లక్షల కోట్లు సంపదని సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని తెలుపుతూ, వ్యవసాయంతో పాటు రైతులకు ఆర్థికంగా బలోపేతం కావడానికి శ్రీగంధం, టేకు, మలబార్, వేపలాంటి ఫారెస్ట్రీ మొక్కలను పెంపు చేసుకోవాలని రైతులకు కలెక్టర్, ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె అనురాధ, శాస్త్రవేత్తలు ఉమారెడ్డి, రాజు, వెంకన్న, నీటిపారుదల ఈఈ సుదర్శన్ రావు, ఏడిఏ దామోదర్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు పల్లె శ్రీను, మాజీ మండల అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండవ ప్రసాద రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, ఎస్కే లాల్ సాబ్, కాబట్టి రమేష్, జాటోతు నరసింహ, పిండి కుమార్, ఎస్కే కమాలుద్దీన్, బోడ వెంకన్న, బొమ్మగాని నవీన్ గౌడ్, నువనాతో మోహన్, నాయకులు రైతులు పరుచూరి సుబ్బారావు, రాగం సాంబయ్య, ఏనుగుతల వెంకటనారాయణ, కందుల సాంబయ్య, గిరగాని నరసయ్య,గట్ల సుదర్శన్, బుచ్చయ్య,కోరే రాములు, వల్లే రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

**అర్చకులకు పలు సంక్షేమ పథకాలు ప్రకటించిన ప్రభుత్వం...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దంపతుల పేర్లపై ప్రత్యేక అర్చన పూజ కార్యక్రమాలు...

కోరుట్ల జూన్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం తెలంగాణ అర్చక ఉద్యోగులకు దూపదీప నైవేద్య అర్చకులకు పలు సంక్షేమ పథకాలు ప్రకటించినందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దంపతుల పేర్లమీద ప్రత్యేక అర్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య



ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ చిలివేరి విజయకుమార్ కటుకం దివాకర్ గోడికే రాములు కోట గంగాధర్ చిట్యాల పద్మ ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహ చారి శ్రీనివాసాచారి నర్సింహ చారి ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య స్వీపర్ పద్మ తదితరులు పాల్గొన్నారు

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు తడగొని రాజు**



పరకాల జూన్ 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం హనుమకొండ జిల్లా తృతీయ మహాసభలు ఈనెల 13 తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరుగనున్నాయని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తడగొని రాజు పిలుపునిచ్చారు.మంగళవారం అమరాదామంలో మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా గూడెల్లి నాగేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో గత బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు.అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం లేదన్నారు.అదికారంలోకి వచ్చే ముందు జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడా ఊసే ఎత్తడం లేదంటు విమర్శించారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యంగా మారాయని అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు సైతం నెల కొంటున్నాయంటు ఆవేదన వ్యక్తం చేశారు.ఈలాంటి ఘటనలు మళ్ళీ మళ్ళీ పునారావృతం కాకుండా సమర్ధవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అందుకు జర్నలిస్టు సమాజం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం జిల్లా మహాసభలకు ప్రతి జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు అంతడుపుల శ్రీనివాస్,దామెర రాజేందర్,కోగిల చంద్రమౌళి,ఏకు రవికుమార్,సిలువేరు రాజు,దేవు నాగరాజు,నాగెల్లి సంతోష్, చుక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో రెండు నూతన షోరూంస్ ప్రారంభించిన పాంటలూన్స్

**మోడర్న్ వినియోగదారుల కోసం ఫ్యాషన్ అనుభవాన్ని సరికొత్తగా నిర్వచిస్తోంది**




హైదరాబాద్,జూన్ 10 (వుదయం విలేఖరి) పాంటలూన్స్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్‌కి చెందిన దేశంలో ప్రముఖ ఫ్యాషన్ రిటైలర్, తాజాగా రామచంద్రపురం మదీనగూడ ప్రాంతాల్లో రెండు కొత్త స్టోర్లను ప్రారంభించి, హైదరాబాద్‌లో తన ఉనికిని మరింత విస్తరించింది. సుమారు 22,000 చ.అ. 29,000 చ.అ.కు పైగా విస్తరించిన స్టోర్ ప్రాంగణాలతో, ఈ ప్రారంభాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న, శైలి పట్ల అవగాహన కలిగిన వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని ఫ్యాషన్-ఫార్వర్డ్ అనుభవాలను అందించాలన్న బ్రాండ్ యొక్క నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.ప్రారంభానికి ముందే అంచనాలను పెంచుతూ, పాంటలూన్స్ ధైర్యమైన, నగరవ్యాప్తంగా విస్తరించిన టీజర్ ప్రచారంతో హైదరాబాద్ను ప్రత్యక్ష ఫ్యాషన్ రన్వేకాగా మార్చింది. నగరంలోని ప్రముఖ ప్రదేశాలలో, ముఖ్యంగా మదీనగూడలో, పాంటలూన్స్ బృందం ధరించిన బొమ్మల సమూహాలు ఏర్పాటు చేయబడ్డాయి, ఇవి ప్రజలలో ఆసక్తి, చర్చలను రేకెత్తించాయి. ఈ వినూత్న ప్రచారం ఫ్యాషన్ షోరూమ్లలో మాత్రమే కాకుండా, నగర ప్రజల మధ్య బ్రాండ్ యొక్క ప్రత్యక్ష ప్రమాణాన్ని, నమ్మకాన్ని స్పష్టం చేస్తోంది. ఈ ప్రారంభోత్సవం గురించి వ్యాఖ్యానిస్తూ, సంగీతా తన్వానీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పాంటలూన్స్ అండ్ స్టైల్ అప్ తెలిపారు, రన్వే-ప్రేరేపిత ట్రెండ్లు రోజువారీ శైలిని ఒకే చోట సులభంగా, ఆకర్షణీయంగా అందించడంలో పాంటలూన్స్ నిబద్ధతను ఈ ప్రదేశాలు ప్రతిబింబిస్తున్నాయి." తాజాగా ప్రారంభించిన స్టోర్లు, కొనుగోలుదారులకు ఫ్యాషన్ను సులభంగా కనుగొనడంలో వారి సంపూర్ణ ఫ్యాషన్ను ఒకే చోట పూర్తి చేసుకునేలా ఆలోచనాత్మకంగా రూపకల్పన చేయబడ్డాయి ు తాజా దుస్తుల నుండి ప్రత్యేకమైన ఆభరణాలు, కలర్ కాస్మెటిక్స్,, ఫ్రాగ్రాన్స్ వరకు అన్ని అందుబాటులో ఉన్నాయి. రెండు స్టోర్లలో ప్రోడక్టుల శ్రేణి పాంటలూన్స్ యొక్క విభిన్న శైలులను ప్రతిబింబించే విధంగా, ప్రతి ఒక్కరి అవసరాలకు అనుగుణంగా విస్తరించబడి ఉంది. పురుషులు, మహిళలు నుండి పిల్లల కలెక్షన్ల వరకు, ఈ శ్రేణిలో అందమైన బేసిక్స్, ఆధునిక సంప్రదాయ దుస్తులు, స్టైలిష్ వర్క్వేర్ ప్రత్యేక సందర్భాలకి తగిన సరికొత్త లుక్స్ ఉన్నాయి. ఇది వినియోగదారుల వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే దుస్తులను అందించడంలో సహాయపడుతుంది.

# భూ తగాదా విషయంలో అన్నను గాయపరిచిన తమ్ముడు.

**3 సంవత్సరాల జైలు శిక్ష 10 వేల రూపాయల జరిమాన.**

మెట్ పల్లి జూన్ 10 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన మల్లయ్య కు ఐదుగురు కుమారులు ఆత్మకూరు గ్రామ శివారులో మల్లయ్య కు ఒక ఎకరం భూమి ఉండగా ఈ యొక్క భూమిని 5 గురు కొడుకులు సమానంగా పంచుకునే క్రమంలో చిన్న కొడుకు బీరయ్య వినకుండా గొడవలు సృష్టించేవాడు ఈ క్రమంలో బీరయ్యకు సంబంధించిన 8 గుంటల భూమిని వదిలేసి మిగతా భూమిని ఆ యొక్క నలుగురు కుమారులు ఒక్కొక్కరు ఒక్కొక్క సంవత్సరం వ్యవసాయం చేసుకొనసాగారు తేదీ 31 8 2019 రోజున బీరయ్య తన ట్రాక్టర్ తో మిగతావారు చేసుకుంటున్న పంటను చెరపడానికి ప్రయత్నించగా దీనికి అడ్డుగా వెళ్లిన తన అన్న అయిన ముత్తయ్య ను పార తో కొట్టగా అతని కుడి భుజంపై గాయం కావడం జరిగింది ఇట్టి విషయం గురించి అతని రెండవ తమ్ముడు నడిపి మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కిరణ్ కుమార్ నిందితుడైన బీరయ్య పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయ మూర్తి అరుణ్ కుమార్ జే ఎఫ్ సీ ఎం మెట్ పల్లి నిందితుడు బీరయ్య (58) కి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు ఇట్టి కేస్ లో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ఇట్టి శిక్ష పడటానికి కృషి చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ అదేవిధంగా పోలీస్ శాఖ తరపున ఇట్టి నేరపరిశోధన అధికారులు ఎస్ఐ కిరణ్ కుమార్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్ఐ జి శ్రీకాంత్ కిరణ్ కుమార్ కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ సునీల్ లను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు

# నిత్యావసర వస్తువుల పంపిణీలో జవాబుదారీతనం ఉండాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 10(వుదయం ప్రతినిధి) నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు మంగళవారం కాటారం మండలం లోని గారెపల్లి, ధన్వాడ గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగాఅదనపు కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం మరియు పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ లో ఘనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



మానకొండూర్ 10 (వుదయం ప్రతినిధి): మానకొండూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు తాజా మాజీ కొండపలకల ఎంపిటిసి గుర్రాల వెంకటరెడ్డి జన్మదిన బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షులు కందిరాజీ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్ గౌడ్, మండల నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, శీలం కుమార్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, గాడిచర్ల భూమయ్య,మీసా రమణయ్య, మాచర్ల కోటేశ్వర్, ఆదిమూలం శ్రీనివాస్, ఆరెపల్లి సునంద్ కుమార్, బుద్ధుల తిరుపతి, కోల శ్రీనివాస్, సంఘసాని నరసింహారెడ్డి, మంద శ్రీనివాస్, ఉప్పు సాయినితీష్ పటేల్, ముత్యం వినయ్, ఆకుల మధు, మారం సంపత్, కూరాకుల రాజు, తుడిచర్ల మహేందర్, నందగిరి బలరాం, తుడిచెర్ల మహేందర్, బుద్ధుల దేవేందర్, దాడి ప్రవీణ్ ,గంగాదేవి శ్రీనివాస్, చీద్రాల సురేష్, వైద వైదిక రావు, రుద్రవరం మధుకర్ , తంగళ్ళపల్లి సంపత్, ముద్దసాని కార్తీక్, దొంగల శ్రీధర్ ,కట్కూరి రాజిరెడ్డి, మాదాసు కుమారస్వామి, బొంగాని మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి.



పరకాల జూన్ 10 (వుదయం ప్రతినిధి ): గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.అనంతరం మొగిలిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదికలో 63 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇళ్లను నిర్మించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,అలాగే ప్రభుత్వఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

## భూ భారతి సద్వినియోగం చేసుకోవాలి. సువర్ణ సురేష్,బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్



వరంగల్ ఈస్ట్ జూన్ 10 ( వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభల సందర్భంగా మంగళవారం, బుధవారం 2రోజులు ఖిలా వరంగల్ మూడు కోటలకు సంబంధించి అరెల్లి బుచ్చయ్య స్కూల్ లో ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ నాగేశ్వర్ రావు తో కలిసి స్థానిక 37%డ%38వ డివిజన్స్ కార్పొరేటర్స్ సువర్ణ సురేష్, ఉమా దామోదర్ యాదవ్ తో కలిసి దరఖాస్తులు తీసుకొవడం జరిగింది. అనంతరం ప్రజలను, రైతులను ఉద్దేశించి కార్పొరేటర్స్, తహసీల్దార్ మాట్లాడుతూ గత ధరణి లో ఉన్న భూ సమస్యలను భూ భారతి పరిష్కారం చేస్తుందని అన్నారు. ప్రధానంగా రికార్డు సరిచేసువడానికి, పాస్ బుక్స్ రానివారికి పాస్ బుక్స్ ఇవ్వడం, ఎలాంటి సమస్య ఉన్న అప్లికేషన్ పెట్టి రషీద్ తీసుకువాని అన్నారు. రెండు రోజులు ఉండే ఈకార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో %=×% కీర్తన్, జూనియర్ అసిస్టెంట్స్ శివ కృష్ణ, స్థానిక నాయకులు సంగరాబోయిన చందర్, శ్రావణ్, రమేష్, రాజు,గిరి, రాజేష్,ప్రభాకర్, లతో పాటు ఆదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ యువజన సంక్షేమ సంఘం సభ్యులు.

-సంఘ భవనానికి బోరు మోటర్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.
-ఎమ్మెల్యే సంజయ్ కి వినతి పత్రాన్ని అందజేసిన గౌడ యువజన సంక్షేమ సంఘం సభ్యులు.



జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసిన హస్నాబాద్ గ్రామ గౌడ యువజన సంక్షేమ సంఘం సభ్యులు గతంలో గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో గౌడ సంఘ భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి గౌడ సంఘ భవనానికి బోరు మోటర్ ప్రహరి గోడకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఎందుకో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటాజం జలంధర్ ధర్మరాజు నాగరాజు సత్తయ్య గణేష్ నాగరాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా బోరు బావి వేస్తున్నారని తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన రైతు

వేంసూర్ జూన్ 10 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండలం అమ్మపాలెం రెవెన్యూ పరిధిలోని దూళ్ల కొత్తూరు కు చెందిన వెంకట దుర్గారావు తన పొలం పక్కన వాల్టా చట్ట ప్రకారం ఎటువంటి అనుమతులు లేకుండానే అర్ధరాత్రి పూట గుట్టు చప్పుడు కాకుండా దొంగతనంగా బోర్ ఏజెంట్ ఒకడు బోర్ వేయించే ప్రయత్నం చేయగా తెల్లరిన తర్వాత గమనించిన రైతు అనుమతులు లేకుండా బోరు వేయవద్దని రైతు కోరిన పట్టించుకోకుండా బోర్ వేసే ప్రయత్నం చేస్తున్నారని, వెంకట దుర్గారావు బోర్ బావి వేయకుండా నిలిపివేయాలని మండల తహసిల్దార్ మాణిక్యరావుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై వుదయం ప్రతినిధి తాసిల్దార్ మాణిక్ రావుని వివరణ కోరగా అనుమతులు లేకుండా ఎవరైనా బోరుబావులు వేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకొని బోర్ వెల్స్ వాహనాన్ని బోరుబావిని సీజ్ చేస్తామని వుదయం ప్రతినిధికు తెలిపారు.



## పాఠశాల శానిటేషన్ వర్కర్లకు మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం



శాయంపేట 10 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు శుభ్రత, హైజిన్ మరియు పారిశుద్ధ్యం పై మండల విద్యాశాఖ అధికారి గారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ వేల్పుల రమేష్ గారు శిక్షణలో శుభ్రత %ఢ%హైజిన్ ప్రాముఖ్యతను, టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి గుర్చి బీ గ్లౌస్ ,మాస్క్ వంటి రక్షణ సామాగ్రి గుర్చి బీవాడాల్సిన క్లీనింగ్ పదార్థాల గుర్చి బీ బ్రష్లు, మాపుల వంటి పరికరాల వాడకం గుర్చి తెలియజేశారు
పరిశుభ్రతను జోన్ టాయిలెట్ శుభ్రత డిస్ ఇన్ఫెక్షన్ వాసన నివారణ గుర్చి జోన్ ఫర్నిచర్ మరియు గోడల శుభ్రత గాజు స్టీల్ మచ్చల తొలగింపు గుర్చి జోన్ బాహ్య ప్రదేశాలు మెట్లు క్యారిడార్లు పరిశుభ్రత డస్ట్ బిన్ ల గుర్చిఅదే ఆవరణలో తోటలో చెట్లు మొక్కల శుభ్రత చెత్త తొలగింపు మొక్కల పెంపకం గుర్చి తెలియజేశారు .అంతే కాకుండా పై నాలుగు జోన్లలో ఏ విధంగా శుభ్రపరచాలో అభ్యాసం చేయించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గడ్డం భిక్షపతి గారు పాఠశాలలను సొంత ఇంటి లాగా పాఠశాల విద్యార్థులను సొంత పిల్లల వలె భావించి మన ఇల్లును ఎంత శుభ్రంగా ఉంచుకునే ప్రయత్నం చేస్తామో పాఠశాలలను కూడా అలా పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని తెలియజేశారు. పరిశుభ్రమైన ,ఆరోగ్యకరమైన వాతావరణంలో పిల్లలు బాగా నేర్చుకోగలుగుతారని ,మరియు శిక్షణకు సంబంధించిన పలు సూచనలు అందజేశారు.

## నూతన కార్యవర్గ ఏర్పాటు.



మెట్ పల్లి జూన్ 10 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో గల గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం నిర్వహించగా నూతన అధ్యక్ష కార్యదర్శులను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన అధ్యక్షులుగా సంగ గంగాధర్ ఉపాధ్యక్షులుగా బొల్లడపు లింబాద్రి పుప్పాల ఆత్మారాం కార్యదర్శిగా బెజ్జంకి నవీన్ కోశాధికారిగా బొడ్ల రాజేందర్ లను సంఘ సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సంగ గంగాధర్ మాట్లాడుతూ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానారు అలాగే సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రసన్న హరికృష్ణ



కోరుట్ల జూన్ 10 (వుదయం ప్రతినిధి) మేడిపెల్లి మండలం కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష్ వివాహం సుష్మిత తో ఇటీవల జరుగగా మంగళవారం కొండాపూర్ లోని అభిలాష్ స్వగృహానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఈకార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మాజీ అధ్యక్షులు అంకం సాగర్ మాజీ సర్పంచ్ సంపత్ మల్లేష్ గౌడ్ గణేష్ అనిల్ శ్రీనివాస్ రావు కళ్యాణ్ కమలాకర్ ప్రశాంత్ సతీష్ రత్నాకర్ తుకారాం అమీర్ మదన్ గంగారాం తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శించి సంతాపం తెలియజేసిన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



ఊర్కొండ న్యూస్ 10వుదయం ప్రతినిధి ఉరుకొండ మండల కేంద్రం బిజెపి నాయకులు బిజెపి గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ గౌడ్ సోదరుడు జగదీష్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో నెల రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు మృతిచెందడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకుని మృతుని కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలియజేసినారు రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అధ్యక్షులు జిల్లా మండల గ్రామ నాయకులు ఎంజెర్ యువసేన సభ్యులు మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేయవద్దు: ఎస్సై జి.అనూష



జన్నారం, జూన్ 10(వుదయం విలేకరి) సోషల్ మీడియా ద్వారా వ్యక్తులు అసత్య ప్రచారాలను చేయవద్దని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియా వేదిక ద్వారా ఏదైనా అసత్య ప్రచారం గానీ ఇతర వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం గాని, చిత్రాలను, వీడియోలను కాని షేర్ చేయకూడదని, ఎవరైనా వ్యక్తులు అలా చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పుడు పోస్టులను ఎవరైనా వ్యక్తి షేర్ చేసిన ఆ గ్రూప్ యొక్క అడ్మిన్ పైన కూడా చర్యలు తీసుకోబడునని అలాగే గ్రూపులలో ఏదైనా ఒక పోస్ట్ చేసే ముందు నిజ నిజాలు తెలుసుకొని పోస్ట్ చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు.



జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి ఎలక్ట్రిసిటీ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీంను వర్తింప చేసే విధంగా చొరవ తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చైర్మన్ చేరా కో చైర్మన్ రాజాలిరు కన్వీనర్ రాంజీ కో కన్వీనర్ ప్రమోద్ కుమార్ ప్రసాద్ కుమార్ బాలు అబిడ్ ఖాన్ ప్రకాష్ తిరుపతి కోశాధికారి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ధన్వాడలో నేడు ఎమ్మెల్యే చే కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే నరహరి ముదిరాజ్



ధన్వాడ జూన్10 (వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్రంలో నేడు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి ముదిరాజ్ తెలిపారు. స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో బుధవారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఇందుకుగాను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కె నరహరి ముదిరాజ్ కోరారు. అంతేకాక కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ని నియమించిన సందర్భంగా వారికి మండల కాంగ్రెస్ పార్టీ ద్వారా హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇందిరమైన లబ్ధిదారులు.



జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి స్మశానవాటికకు స్థలం కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోర్టుకు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేసిన డబల్ బెడ్ రూం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాల కల్పన విషయాన్ని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తన వంతుగా సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో ధార్మిక నరేందర్ రామగిరి రమేష్ బొల్లారం స్వామి విజయ ఖలీల్ శ్రీను పద్మ అజార్ రవికుమార్ ఫజల్ శివాజీ అక్మల్ కమలాకర్ కృష్ణ సత్యం తదితరులు పాల్గొన్నారు

## జనంసాక్షి ఎడిటర్ పై కేసు.. ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడియే

టీయుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ

మెట్ పల్లి జూన్ 10 (వుదయం విలేఖరి) జనం సాక్షి పత్రిక ఎడిటర్ మహమ్మద్ ముజీబుల్ రెహమాన్ పై నమోదు చేసిన కేసు ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణించాల్సిందేనని ఆ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహమ్మద్ అజీమ్ లు డిమాండ్ చేశారు ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు మంగళవారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు ఎవరైనా వ్యతిరేకంగా వార్తలు రాస్తే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలే కానీ అక్రమంగా కేసులు నమోదు చేయటం ఎంతవరకు సమంజసమని వారు విమర్శించారు పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో రెహమాన్ లేనప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రెహమాన్ పై ఫిర్యాదు చేయడం దానికి రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమేనని ప్రజా వ్యతిరేకతను జనంసాక్షి పత్రికలో ప్రచురించడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడిందని వారు ఆరోపించారు జనం సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును విరమించుకోకుంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు హెచ్చరించారు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి ఘన సన్మానం



నారాయణపేట టౌన్ జూన్10 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిని ఆ పార్టీ నాయకులు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. సివిల్ భవన్ లో అభినందనలు తెలుపుతూ పూల మొక్కను అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, వెంకు గౌడ్, ఎండి మాజీద్ పాష ఉన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత.




జగిత్యాల జూన్ 10 (వుదయం ప్రతినిధి) మల్యాల మండలం నూకపెల్లి శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి ఆలయ 11వ వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్నారు ఇందులో భాగంగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఇట్టి వార్షికోత్సవ వేడుకలకు రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో బండారి వేణుగోపాలరావు బండారి దివాకర్ రావు ఎలిమిల్ల సత్తయ్య గంపరాములు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

## దశ దిన కర్మకు ఆర్థిక సహాయాన్ని అందించిన పిఏసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి



జయశంకర్ భూపాలపల్లిజూన్ 10(వుదయం ప్రతినిధి) మహదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులో నైట్ వాచ్ మెన్ గా పని చేస్తున్న తుంగల లస్మన్న కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబానికి మంగళవారం పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి పరామర్శించి దశ దిన కర్మకు 5000 రూపాయలతోపాటు 25 కిలోల బియ్యం బస్తాని ఆర్థిక సహాయంగా అందించారు అదే కాక లస్మన్న మృతి చెందిన రోజే సహకార సంఘం బ్యాంకు నుంచి 15000, వేల రూపాయలు చైర్మన్ డైరెక్టర్లు,బ్యాంక్ సిబ్బంది కలిసి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు,చిటికెన సరిత శ్రీనివాస్,ఎండీ. ఇబ్రహీం,తోపాటు తదితరులు పాల్గొన్నారు.





# బిజినెస్






## ఎంఎస్ఎంఇ వ్యాపారులకు మరింత మద్దతు

ఎంఎస్ఎంఇ వ్యాపారాలకు మరింత మద్దతును అందించనున్నామని షిప్‌రాకెట్ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) అతుల్ హెహతా అన్నారు. చిన్న వ్యాపారాల ఉత్పత్తుల రవాణ, అమ్మకాలకు సొల్యూషన్స్‌ను అందిస్తున్నామన్నారు. ఆ వర్గాలకు మరింత చేరువ కావడానికి హైదరాబాద్‌లో షిప్‌రాకెట్ యాత్ర 2025ను నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అతుల్ మెహతా మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని ఎంఎస్ఎంఈ వర్తకులకి అవసరమైన సాధనాలు, సాంకేతికతను సమకూర్చడంపై అవగాహన పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం డెలివరీకి మూడు రోజులు పడుతోందన్నారు. త్వరలోనే ఇక్కడ గోడౌన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా డెలివరీ సమయాన్ని మూడు గంటలకు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ”తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు షిప్‌రాకెట్ ప్లాట్‌ఫాంలో 18,000 మంది పైగా విక్రేతలు చేరారు. తద్వారా ఈ రెండు రాష్ట్రాలు షిప్‌రాకెట్‌కు వ్యూహాత్మక మార్కెట్లుగా ఆవిర్భవించాయి. ఈ విక్రేతలు మొత్తం మీద 2 కోట్ల షిప్‌మెంట్లకు దోహదపడ్డారు. 2024-25లో తెలుగు రాష్ట్రాల నుంచి షిప్‌మెంట్ల పరిమాణం వార్షిక ప్రాతిపదికన 25 శాతం వృద్ధితో 35 లక్షల పైగా షిప్‌మెంట్ల స్థాయికి చేరింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో వృద్ధిని అంచనా వేస్తున్నామన్నారు. డ్రోన్‌లతోనూ డెలివరీ సేవలను అందుబాటులోకి తేనున్నామన్నారు.

## ఎంఎస్ఎంఈలపై మరింత ఫోకస్

త్వరలో పబ్లిక్ ఇష్యూకి వస్తోన్న ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్.. ఎంఎసఎంఈలకు తన సేవలను మరింత విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయంగా, దేశీయంగా తమ వ్యాపారాలను విస్తరించాలనుకునే ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకమైన సేవలందించనున్నట్లు సంస్థ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) సీఈఓ అతుల్ మెహతా చెప్పారు. షిప్‌రాకెట్ పోర్టల్‌పై ఇప్పటికే 3 లక్షల మంది విక్రేతలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల నుంచి దాదాపు 18 వేల మంది విక్రేతలు షిప్‌రాకెట్ ద్వారా 2 కోట్లకు పైగా ఉత్పత్తులను విక్రయించారని తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఎసఎంఈలు చేసిన షిప్‌మెంట్స్ 35 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. కాగా కంపెనీ హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా 32 వేర్‌హౌసెసను నిర్వహిస్తోందని మెహతా చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఢిల్లీలో డార్క్ స్టోర్స్ పేరుతో క్విక్ కామర్స్ సేవలను ప్రారంభించామని, దశల వారీగా దీన్ని ఇతర నగరాలకు విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే హైదరాబాద్‌లో డ్రోన్ ద్వారా ఉత్పత్తుల డెలివరీని చేపట్టాలని చూస్తున్నట్లు మెహతా తెలిపారు.



## 3400 కిలోల అక్రమ బంగారం సీజ్

సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో SPMCIL 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 2024-25 మధ్యకాలంలో ప్రభుత్వం 3.4 మెట్రిక్ టన్నుల బంగారాన్ని అంటే 3400 కిలోల స్మగ్లింగ్ ద్వారా పట్టుబడినట్లు, ఆ బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి అప్పగించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూన్ 9న తెలిపారు. ఈ పనులన్నీ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా



లిమిటెడ్ ద్వారా చేఇనట్లు తెలిపారు. ఢిల్లీలో SPMCIL కొత్త కార్పొరేట్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తూ సీతారామన్ ఈ విషయం వెల్లడించారు. ఇప్పుడు అక్రమంగా రవాణా చేయబడిన బంగారం పట్టుబడినప్పుడల్లా, దానిని SPMCIL ద్వారా శుద్ధి చేసి ఆపై RBI కి అందజేస్తారు అని సీతారామన్ అన్నారు. 2023-24లో మొత్తం 4,869 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో మయన్మార్ సరిహద్దు స్మగ్లింగ్‌కు అతిపెద్ద స్మగ్లింగ్ మార్గంగా ఉండేది. అక్రమ బంగారం అక్రమ రవాణాను ఆపడం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ బృందం బాధ్యత. ప్రతి సంవత్సరం ఇంత పెద్ద మొత్తంలో బంగారం పట్టుబడుతున్నప్పటికీ, సరిహద్దు దాటి అక్రమ రవాణాను పూర్తిగా ఆపడం ఇప్పటికీ ఒక సవాలుగానే ఉంది. ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కేంద్ర బ్యాంకు బంగారు నిల్వలకు జోడిస్తోంది. దాని ద్రవీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తోంది. ఒక వైపు, ఇది అక్రమ వాణిజ్యానికి దెబ్బ తగులుతుండగా, మరోవైపు, దేశ బంగారు మూలధనం బలపడుతోంది. SPMCIL సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో SPMCIL 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 2016-17లో SPMCIL కూడా తన అప్పులన్నింటినీ తిరిగి చెల్లించిందని అన్నారు. 2023-24లో కంపెనీ రూ.364 కోట్ల డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. ఇది దాని ఆర్థిక పరిస్థితిని చూపిస్తుంది. ప్రస్తుతం SPMCIL వృత్తిపరమైన పద్ధతిలో నడుస్తోందని, దానికి నవరత్న హోదా ఇవ్వడాన్ని కూడా పరిగణించవచ్చని సీతారామన్ అన్నారు.

## పోస్టాఫీసులో సూపర్ స్కీమ్..
### ఇందులో ఇన్వెస్ట్ చేస్తే లక్షాధికారి కావచ్చు!




ఈ పథకం లాక్-ఇన్ పిరియడ్ 5 సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే.. ప్రతి ఒక్కరూ తాము కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితమైన, గొప్ప రాబడిని ఇచ్చే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అందుకే మీరు కూడా ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు మీకు గొప్ప ఎంపికగా ఉంటాయి. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీకోసం ఒక బలమైన నిధిని సృష్టించుకోవచ్చు. పోస్టాఫీస్ పథకాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. అందుకే అందరూ జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం అంటే పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల NSC ని పెట్టుబడికి ఉత్తమమైనదిగా భావిస్తారు. పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు కేవలం ఐదు సంవత్సరాలలో మీ కోసం మంచి నిధిని నిర్మించుకోవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు దాదాపు రూ.5 లక్షల ప్రయోజనాన్ని పొందవచ్చు. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం పథకం పెట్టుబడిదారులకు మంచి వడ్డీని ఇవ్వడానికి కూడా ప్రసిద్ధి చెందింది. ఈ పథకం దాని రాబడి, ప్రయోజనాల కారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా ఉంది. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రంలో పెట్టుబడి పెట్టడానికి, మీరు ఏదైనా పోస్ట్ ఆఫీస్ పథకంలో కనీసం రూ. 1,000 తో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడంపై, పెట్టుబడిపై వార్షికంగా 7.7 శాతం వడ్డీని ఇస్తున్నారు. ఈ పథకం లాక్-ఇన్ పిరియడ్ 5 ??సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే తిరిగి పొందగలరు. మీరు వడ్డీ ప్రయోజనాన్ని పొందే అవకాశాన్ని కోల్పోవచ్చు. మీరు 1 లక్ష డిపాజిట్ చేసినట్లయితే 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు 1.45 లక్షలు లభిస్తాయి. ఈ పథకంలో, మీరు మీ పిల్లల పేరు మీద కూడా సులభంగా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం నిబంధనల ప్రకారం, మీరు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఖాతా తెరిస్తే, తల్లిదండ్రులు ఖాతాను నిర్వహిస్తారు. పోస్టాఫీసులోని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో 5 సంవత్సరాల పాటు ఒకేసారి రూ. 5 లక్షలను డిపాజిట్ చేయడం ద్వారా పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందవచ్చు. దీనిపై ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 7.7%. ఈ పథకంలో ప్రతి సంవత్సరం మీ డిపాజిట్ మొత్తానికి వడ్డీ జోడిస్తారు. తరువాతి సంవత్సరంలో మీరు ఆ పెరిగిన మొత్తంపై వడ్డీని పొందుతారు. ఉదాహరణకు మొదటి సంవత్సరంలో 5 లక్షలపై రూ.38,500 వడ్డీ మొత్తాన్ని రూ.5,38,500. అదేవిధంగా ప్రతి సంవత్సరం వడ్డీని జోడించడం ద్వారా 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మొత్తం రూ.7,24,513 అవుతుంది. మీరు మొత్తం రూ.2,24,513 నికర లాభం పొందవచ్చు.



## నాలుగో రోజూ లాభాలొచ్చాయ్

భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో పాటు గతవారం ఆర్‌బీఐ రెపో రేటును 0.50 శాతం తగ్గించిన నేపథ్యంలో మదుపరులు వడ్డీ రేట్ల ప్రభావిత రంగాలైన బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, వాహనం, క్యాపిటల్ గూడ్స్ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెంచడం ఇందుకు దోహదపడింది. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 480 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 256.22 పాయింట్ల లాభంతో 82,445.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్ల వృద్ధితో 25,103.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీకి ఈ ఏడాదిలో ఇదే గరిష్ఠ ముగింపు స్థాయి. లలిత జువెలరీ రూ.1,700 కోట్ల ఐపీఓ: తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో షోరూమ్‌లను నిర్వహిస్తున్న స్వర్ణ, వజ్రాభరణాల విక్రయ సంస్థ లలిత జువెలరీ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా మొత్తం రూ.1,700 కోట్లు సమీకరించాలనుకుంటున్నట్లు డీఆర్‌హెచ్‌పీలో వెల్లడించింది. అందులో రూ.1,200 కోట్లు తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ రూ.500 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు.

## ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి రాపిడో..

నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. NRAI 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది.. బైక్, టాక్సీ యాప్ సేవలను అందించే రాపిడో కంపెనీ భారతదేశంలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించబోతోంది. కంపెనీ ఈ నిర్ణయం తర్వాత స్విగ్గీ, జొమాటో కఠినమైన సవాలును ఎదుర్కోబోతున్నాయి. స్విగ్గీ, జొమాటోలకు గట్టి పోటీని ఇస్తుంది.నివేదికల ప్రకారం, రెస్టారెంట్లకు చాలా తక్కువ కమీషన్ అందించడం ద్వారా రాపిడో మార్కెట్‌ను పెంచుకోవాలని యోచిస్తోంది.

ఆర్డర్ ధర ఆధారంగా రెస్టారెంట్ల నుండి రాపిడో 8-15 శాతం కమీషన్ వసూలు చేస్తుంది. ఈ ధర జొమాటో, స్విగ్గీ 16-30 శాతం కంటే చాలా తక్కువ. నివేదికల ప్రకారం, రాపిడో రూ.400 కంటే తక్కువ ఆర్డర్‌లకు రూ.25, రూ.400 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు రూ.50 స్థిర రుసుము వసూలు చేస్తుంది. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. NRAI 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది. ప్రస్తుతం యాప్ బైక్, ఆటో, ఆటో షేర్, పార్సెల్, క్యాబ్ ఎకానమీ, క్యాబ్ ప్రీమియం వంటి సేవలను అందిస్తోంది. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించిన మొదటి యాప్ రాపిడో కాదు. గతంలో ఓలా 2015లో ఓలా కేఫ్‌ను ప్రారంభించడానికి విజయవంతమైన ప్రయత్నం చేసింది. 2017లో ఫుడ్‌పాండా ఇండియాను కొనుగోలు చేసింది. ఇటీవల ఓలా ప్రభుత్వ మద్దతుగల డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా తిరిగి ప్రవేశించింది. అదేవిధంగా ఉబెర్ 2017లో భారతదేశంలో ఉబెర్ ఈట్స్‌ను ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్‌గా ప్రారంభించింది. కానీ అది విజయవంతం కాలేదు. అలాగే ఉబెర్ తన వ్యాపారాన్ని జోమాటోకు విక్రయించడం ద్వారా మార్కెట్ నుండి నిష్క్రమించింది. దీనిలో ఉబెర్ జొమాటోలో 10 శాతం వాటాను పొందింది.



# జాతీయం – అంతర్జాతీయం



## శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర వాయిదా

న్యూఢిల్లీ : భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర వాయిదా పడింది. అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ యాక్సియం చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం ఎక్స్4 మిషన్ 11వ తేదీకి వాయిదా పడింది. అమెరికాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారంనాడు సాయంత్రం 5.30గంటలకు నింగిలోకి దూసుకెళ్తుందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వెల్లడించింది. మంగళవారం సాయంత్రం 5.52గంటలకు జరగాల్సిన ఈ ప్ర యోగం వాతావర ణం అనుకూలించని కారణంగా బుధవారానికి వాయిదా ప డ్డట్లు ఇస్రో తెలిపిం ది. స్పేస్ఎక్స్ ఫా ల్కన్ 9 రాకెట్ ద్వా రా శుభాన్షు అంతర్జాతీయ అంతరిక్ష కేం ద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లనున్నారు.

తద్వారా 41 ఏళ్ల తర్వాత రోదసీ యాత్ర చేయనున్న రెం డో భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నారు. ఇంతకు ముందు రాకేశ్ శర్మ , రష్యా సహకారంతో అంతరిక్షయా నం చేసిన సంగతి తెలిసిందే. రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి 8 రోజులుండి తిరిగి వచ్చారు. రాకేశ్ శర్మను శుభా న్షు తన స్ఫూర్తి ప్రదాతగా భావిస్తుంటారు. శుభాన్షుతోపాటు పోలండ్, హంగరీకి చెందిన కమాండర్ పెగ్గీ విట్స న్, మిషనల్ స్పెషలిస్టులు టివోర్ కపు, స్లావోజ్ ఉజ్నాన్స్కీవిస్నీవెక్సీ బయలుదేరుతున్నారు. ఈ మిషన్కు శుభా న్షు శుక్లా పైలట్గా వ్యవహరింబోతున్నారు. నాసా సహకారంతో ఐఎస్ఎస్లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. అంతరిక్ష కేంద్రం లో కనీసం రెండు వారాల పాటు ఉంటారు. తిరిగి ఎప్పు డు వచ్చేది ఇంకా షెడ్యూల్ నిర్ణయం కాలేదు. అంతరిక్ష కేంద్రంలో వివిధ ప్రపంచ సంస్థల నుంచి దాదాపు 60 వివిధ అంతరిక్ష పరిశోధనప్రయోగాలు చేయనున్నారు. యాక్సియమ్ స్పేస్ సంస్థ సహకారంతో ఇస్రో ఈ ప్రయోగానికి రూ. 550 కోట్లు ఖర్చు పెడుతోంది. భారత్కు సంబంధించి ఎనిమిది ప్రయోగాలను శుక్లా చేపట్టనున్నారు. నిజానికి మే 29 నే ఈ ప్రయోగం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. తొలుత ఈ ప్రయోగాన్ని జూన్ 8 వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత ఈ ప్రయోగం బుధవారానికి వాయిదా పడింది. ప్రయోగానికి ముందు సన్నాహాల్లో చిన్న సాంకేతిక సమస్యను గుర్తించడంతో మిషన్ను వాయిదా వేసినట్టు యాక్సియమ్ స్పేస్, నాసా సంయుక్తంగా ప్రకటించాయి.

## మీడియాకు దూరంగా ఎందుకు పారిపోతున్నారు?



న్యూఢిల్లీ : మీడియాకు దూరంగా ఎందుకు పారిపోతున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ ప్రశ్నించింది. విలేకరుల సమావేశం నిర్వహించకపోవడంపై ప్రతిపక్ష పార్టీ సోమవారం ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. ఇంకా ఎందుకు పారిపోతున్నారని అడిగింది. ప్రశ్నలు, సమాధానాలు సిద్ధం చేయడానికి సమయం పడుతుందా? అని ప్రశ్నించింది. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి పదవిలో 11 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్క్రిప్ట్ లేని విలేకరుల సమావేశం నిర్వహించాలని తాము సవాల్ చేశామని అన్నారు. 'ప్రశ్నలు, సమాధానాలు సిద్ధం చేయడానికి, దోషిలా ప్రశ్నించడానికి తగిన వ్యక్తులను కనుగొనడానికి సమయం పడుతుందా? లేదా భారత్ మండపం ఇంకా పూర్తిగా సిద్ధం కాలేదా?' అని ప్రశ్నించారు. గత ప్రధానుల మాదిరి విలేకరుల సమావేశాలు నిర్వహించే ధైర్యం మోడీకి లేదని జైరాం రమేశ్ విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాయకులంతా స్వేచ్ఛాయుత విలేకరుల సమావేశాలు నిర్వహిస్తారని, అయితే మన నాయకుడు 11 ఏండ్లుగా ఒక్క మీడియా సమావేశాన్ని కూడా ఎదుర్కోలేదని ఆరోపించారు. గతేడాది ఎన్నికల ప్రచారం సందర్భంగా మోడీ మీడియా సమావేశాలకు దర్శకత్వం వహించారని, స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్నారని అన్నారు. గతంలోని ప్రధానులంతా విలేకరుల సమావేశాలు నిర్వహించేవారు, ప్రశ్నలకు ఓపికతో సమాధానం చెప్పేవారు అని అన్నారు.

## తమిళనాడు పిటిషన్ అత్యవసర విచారణకు నిరాకరణ

న్యూఢిల్లీ : సమగ్రశిక్షా పథకం కింద తమ వాటా నిధులను కేంద్రం నిలిపివేయడంపై పిటిషన్ను అత్యవసర జాబితా చేయాలన్న తమిళనాడు అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్రానికి అందాల్సిన రూ.2000 కోట్లకు పైగా నిధులను నిలిపివేసినట్లు స్టాలిన్ ప్రభుత్వం పిటిషన్లో పేర్కొంది. ఈ కేసులో అత్యవసర పరిస్థితి లేదంటూ జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ పేర్కొంది. జూన్ 3న విద్యా సంవత్సరం ప్రారంభమైందని, నిధుల కొరత రాష్ట్రంలోని సుమారు 48 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తమిళనాడు తరపు సీనియర్ న్యాయవాది పి.విల్సన్ కోర్టుకు తెలిపారు. ఎప్పటి నుండి నిధులు నిలిచిపోయాయని జస్టిస్ మిశ్రా ప్రశ్నించగా.. గతేడాది నిధులు అందలేదని, తాము ఈ ఏడాది మే 20న పిటిషన్ దాఖలు చేశామని విల్సన్ పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితి లేదంటూ జస్టిస్ మిశ్రా పిటిషన్ను జాబితా చేసేందుకు తిరస్కరించారు. సమగ్ర శిక్షా పథకం నిధులను పంపిణీ చేయకపోవడానికి "స్పష్టమైన మరియు ప్రత్యక్షమైన" కారణం, కేంద్రం త్రిభాషా పథకంతో కూడిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020, ఎన్ఈపీ -ఆదర్శప్రాయమైన పీఎం శ్రీ పాఠశాలల పథకాన్ని విధించడాన్ని స్టాలిన్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించడంతో ముడిపడి ఉన్నదని న్యాయవాదులు విల్సన్, అపూర్వ్ మల్హోత్రాలు పిటిషన్లో పేర్కొన్నారు. పీఎం శ్రీ పాఠశాలల పథకం రాష్ట్రంలో పూర్తిగా ఎన్ఈపీ 2020 అమలును తప్పనిసరి చేస్తుందని తెలిపింది. సమగ్రశిక్షా పథకం కింద నిధులు పొందే రాష్ట్ర హక్కును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. సహకార సమాఖ్య సిద్ధాంతం గురించి తెలియకపోవడమే కారణమని పిటిషన్ వాదించింది. విద్యానిధులను నిలిపివేయడం అంటే ఎంట్రీ 25, జాబితా 3 కింద చట్టం చేయడానికి రాష్ట్రానికి ఉన్న రాజ్యాంగ అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని, రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఈపీ-2020ని పూర్తిగా అమలు చేయాలని మరియు రాష్ట్రంలో అనుసరిస్తున్న విద్యా విధానం నుంచి వైదొలగాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు యత్నిస్తోందని పిటిషన్ పేర్కొంది.

## మానవత బోటు స్వాధీనం

ప్రముఖ పర్యావరణ కార్యకర్త గ్రెటా థన్బర్గ్ నేతృత్వంలో గాజాకు మానవతా సాయం తీసుకెళ్తున్న బోటును ఇజ్రాయిల్ బలగాలు సోమవారం స్వాధీనం చేసుకున్నాయి. అందులో ప్రయాణిస్తున్న గ్రెటా, పాలస్తీనా సంతతికి చెందిన యురోపియన్ పార్లమెంట్లో ఫ్రెంచి సభ్యురాలు రిమా హసన్తోపాటు 12 మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నాయి. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత వినాశకర దాడులను చవిచూస్తున్న గాజాలో సాగుతున్న సైనిక ఆపరేషన్పై నిరసన తెలిపేందుకు వీరు అక్కడికి వెళ్లిన సంగతి తెలిసిందే. గాజా ప్రజలకు ఎంతగానో అవసరమైన ఆహారాన్ని తీసుకెళుతుండగా, ఇజ్రాయిల్ బలగాలు, బోటులోని కార్యకర్తలను కిడ్నాప్ చేశాయని ఈ యాత్రను నిర్వహించిన ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కొయిలేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

"ఆ నౌకలోకి అక్రమంగా ఎక్కి లోపల వున్న నిరాయుధులైన పౌరులను కిడ్నాప్ చేశారని, ప్రాణాధారమైన సహాయాన్ని, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారని ఆ సంస్థ తెలిపింది. ఆ నౌకలో బేబీ ఫార్ములా, ఆహారం, వైద్య సరఫరాలు వున్నాయని పేర్కొంది. గాజాకు దాదాపు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లో ఆ నౌకను స్వాధీనం చేసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. నిర్బంధించిన నౌకలోని కార్యకర్తలకు ఖైదీ యూనిఫారాలు ఇవ్వాలని ఇజ్రాయిల్ ఆదేశించినట్లు తెలిసింది. ఖైదీలు కాని వారికి ఖైదీ యూనిఫారాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడం



అత్యంత అసాధారణమైన చర్య అని మానవ హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇదొక పబ్లిక్ రిలేషన్స్ స్టంట్ అని, ఆ బోటును ఇజ్రాయిల్ ఓడరేవు అష్డాడ్కు తరలించామని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అందులోని కార్యకర్తలందరినీ వారిదేశాలకు పంపిస్తామని, అందులోని సహాయాన్ని గాజాకు పంపిస్తామని తెలిపింది. వారం రోజుల క్రితం సిసిలీ నుండి బయలుదేరిన ఈ మాడ్లీన్ ఓడలోని కార్యకర్తల బృందానికి వాతావరణ మార్పులపై పోరుడుతున్న కార్యకర్త గ్రెటా థన్బెర్గ్ నాయకత్వం వహిస్తున్నారు.

గతనెలలో సముద్ర మార్గాన గాజా చేరుకోవడానికి ఫ్రీడమ్ ఫ్లోటిల్లా విఫలయత్నం చేసింది. మాల్టా సముద్ర తీర ప్రాంతంలో అంతర్జాతీయ జలాల్లో వుండగా రెండో డ్రోన్లతో దాడులు చేశారు.

## ఫేస్ మాస్క్లు ధరిస్తే అరెస్ట్ చేయండి

లాస్ఏంజెల్స్లో నిరసనలపై ట్రంప్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. ఫేస్ మాస్క్లు ధరించిన నిరసనకారులను అరెస్ట్ చేయాలని ప్రభుత్వ ఏజెంట్లను ఆదివారం ఆదేశించింది. లాస్ఏంజెల్స్లో హింస, అశాంతిని అణచివేసిన నేషనల్ గార్డ్ ( రాష్ట్ర గవర్నర్లచే నియంత్రించే మిలటరీ)ని ట్రంప్ ప్రశంసించారు. మాస్క్లు ధరించిన వారిని వెంటనే అరెస్ట్ చేయండి అని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్లో పేర్కొన్నారు. ఇక నుంచి నిరసనల సమయంలో మాస్క్లు ధరించడానికి అనుమతి ఉండదు



అని ట్రంప్ గతంలో అన్నారు. అయితే ఇటువంటి ఉత్తర్వులుజారీ చేసే అధికారం సమాఖ్య ప్రభుత్వానికి ఉందా లేదా అనే అంశంపై స్పష్టత లేదు. సాధారణంగా భద్రతా దళాలు గుర్తించకుండా ఉండేందుకు, బాణాసంచా , పోలీసులు వినియోగించే పెప్పర్ స్ప్రే, టియర్గ్యాస్ వంటి వాటి నుండి వెలువడే పొగ నుంచి రక్షించుకునేందుకు నిరసనకారులు మాస్క్లు వినియోగిస్తుంటారు. మరోవైపు లాస్ఏంజెల్స్లో ఆదివారం ట్రంప్ కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ ట్రూప్స్ను మోహరించారు. అయితే కాలిఫోర్నియా దళాల మోహరింపు చట్టవిరుద్ధమని ఆ రాష్ట్ర డెమోక్రటిక్ గవర్నర్ న్యూసమ్ మండిపడ్డారు. నావికాదళాలను మోహరిస్తామన్న ట్రంప్ బెదిరింపులు లాస్ఏంజెల్స్లో పరిస్థితి తీవ్రతరం కావడానికి కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం మోపుతుండటంతో లాస్ ఏంజెల్స్లో ఆగ్రహ జ్వాలలు మిన్నంటిన సంగతి తెలిసిందే. గత రెండు రోజుల నుంచి తీవ్రస్థాయిలో నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. ఆదివారం సాయంత్రం డౌన్టౌన్ వీధిలో అల్ఫాబెట్కి చెందిన వెమో కార్లను తగులబెట్టిన దృశ్యాలు సోషల్మీడియాలో వైరల్గా మారాయి.

## అమెరికాలో భారతీయ విద్యార్థిపై అమానుషం

భారతీయ విద్యార్థి పట్ల అమెరికాలో అమానుషంగా ప్రవర్తించారు. విమానం దిగిన అతడ్ని ఎయిర్పోర్టులో సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. చేతులకు సంకెళ్లు వేసి అదుపు లోకి తీసుకున్నారు. ఆ తర్వాత అమెరికా నుంచి బహిష్కరించారు. సోషల్ మీడియా యూజర్, సామాజిక వ్యవస్థాపకుడు, కునాల్ జైన్ ఈ దారుణం గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నిన్న రాత్రి న్యూయార్క్ విమానాశ్రయంలో యువ భారతీయ విద్యార్థికి సంకెళ్లు వేశారు. ఏడుస్తున్న అతడి పట్ల నేరస్థుడిలా ప్రవర్తించడాన్ని నేను చూశాం. తన కలల కోసం అతడు వచ్చాడు. ఎలాంటి హాని కలిగించలేదు. ఒక ఎన్ఆర్ఐగా నేను నిస్సహాయంగా ఉండిపోయా. హృదయ విదారకంగా భావించా. ఇది ఒక మానవ విషాదం అని ఎక్స్లో పేర్కొన్నారు. ఆ భారతీయ విద్యార్థి హర్యానాలో మాట్లాడినట్టు జైన్ తెలిపారు. వీసా పొంది అమెరికా వచ్చే ఇలాంటి పిల్లలు తాము ఎందుకు వచ్చామో అన్నది ఇమ్మిగ్రేషన్ అధికారులకు వివరించలేక పోతున్నారని అన్నారు. దీంతో వారి పట్ల ఇలా ప్రవర్తించి , సంకెళ్లు వేసి తిరుగు విమానంలో పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇలాంటి కేసులు మూడు, నాలుగు జరుగుతున్నాయని ఆరోపించారు.

అమెరికా లోని భారత రాయబార కార్యాలయం , విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వీటిపై స్పందించాలని జైన్ కోరారు.

## జాతీయవాదం పెరగడం ప్రమాదం



ఏ నాయకుడి పేరు పెట్టకుండా "వివిధ దేశాల్లో జాతీయవాద రాజకీయాలు పెచ్చరిల్లడం దురదృష్టకర పరిణామమని పోప్లియో ఆదివారం వాటికన్ సిటీలో జరిగిన ప్రార్థనల సందర్భంగా విమర్శించారు. అమెరికా నుంచి పోప్గా ఎన్నికైన మొదటి వ్యక్తి పోప్లియో. సెయింట్ పీటర్స్ స్క్వేర్లో వేలాది మందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మాటలు చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో (పోప్ కాక ముందు) ట్రంప్ విధానాలను నేరుగా విమర్శించిన పోప్ ఇప్పుడు పేర్లు పెట్టకుండానే నర్మగర్భంగా సరిహద్దులను మూసివేయడం 'గోడలు' బద్దలు కొట్టడం, ద్వేషాన్ని విరజిమ్మకపోవడం క్రిష్టియానిటీలో కీలక విషయాలన్నారు. గత పోప్ ఫ్రాన్సిస్ ట్రంప్ విధానాలను గట్టిగా విమర్శించేవారు. ఈ ఏడాది జనవరిలో వేలాది వలసదారులను దేశం నుంచి వెళ్లగొట్టడం మానవత్వం కాదని, అవమానకరమైన ఈ చర్యను నిలిపివేయాలని ట్రంప్కు విజ్ఞప్తి చేశారు. ఆయనెవరైనప్పటికీ మనుషుల్లో అనుసంధానించు కోగలడా? అడ్డు గోడలు నిర్మించాలని చూసే వారు క్రిష్టియనే కాదని ఘాటుగా ట్రంప్నుద్దేశించి ఆయన మాట్లాడటం కీలకాంశమని పరిశీలకులంటున్నారు.

## మేఘాలాయలో శవమైన రాజా కేసు..



పెళ్లి చేసుకుని, భర్త రాజా రఘువంశీని హనీమూన్ పేరిట మేఘాలాయకు తీసుకువెళ్లి చంపించింది భార్య సోనమే అని వెల్లడైంది. అత్యంత విషాదాంతం, అర్ధాంతర జీవితం రఘువంశీకి మిగిలింది. మధ్యప్రదేశ్లోని ఇండోర్కు చెందిన రఘు భార్య హంతకురాలై ఇప్పుడు ఉత్తరప్రదేశ్లోని గజియాపూర్ పోలీసు స్టేషన్లో పోలీసులకు లొంగిపోయింది. తాను ముగ్గురిని కిరాయికి మాట్లాడుకుని భర్తను చంపించిన మాట వాస్తవమేనని అందమైన సోనమ్ పేరున్న ఈ పతీహంతకి తెలిపింది. ఆమె చెప్పిన వివరాల ప్రకారం ముగ్గురు కిరాయి దుండగులను అర్థరాత్రి తరువాత సాగించిన దాడులలో పోలీసులు అరెస్టు చేశారు.

జరిగిన మొత్తం ఘటన వివరాలను మేఘాలయా డిజిపి నాన్గరంగ్ వార్తా సంస్థలకు సోమవారం తెలిపారు. ఇటీవలే పెళ్లయిన తరువాత జంట మధ్యప్రదేశ్కు దూరంగా ఉన్న మేఘాలయాలోని అత్యంత మారుమూల, ఏకాంత ప్రాంతం ఈస్ట్ ఖాసీ పర్వతాల్లోని సోహ్రా ప్రాంతానికి వెళ్లారు. ఈ మహిళనే ఆయనను పట్టుపట్టి అక్కడకు తీసుకువెళ్లిందని ఇంటరాగేషన్లో వెల్లడైంది. ప్రస్తుతం యుపి పోలీసు కస్టడీలో ఈ మహిళ ఉంది. ఘాజీపూర్లోని నందగంజ్ పోలీసు స్టేషన్లో సోనమ్ సరెండర్ అయింది. మే 11వ తేదీన పెళ్లయిన తరువాత ఇద్దరూ, 23వ తేదీన ఇద్దరూ జాడ తెలియకుండా పొయ్యారు. తామిద్దరం అదృశ్యం అయినట్లు సోనమ్ అతి తెలివిగా ప్రచారం చేసింది. ఇద్దరు గల్లంతు తరువాత క్రమంలో పోలీసులు , అక్కడి అధికారుల బృందాలు జరిపిన గాలింపుల క్రమంలో భర్త రఘువంశీ శవం అక్కడి కాలువలో దొరికింది. భార్య జాడ తెలియలేదు. అక్కడి ప్రత్యక్ష సాక్షాలు, రఘు కుటుంబీకుల సమాచారంతో ఈ ఘటనలో ఆమె పాత్ర ఉందనే దిశలో పోలీసు దర్యాప్తు సాగింది. ఇప్పుడు ఆమె సరెండర్తో ఇదే నిజం అని స్పష్టం అయింది. అరెస్టు అయిన ముగ్గురిలో ఇద్దరిది మధ్యప్రదేశ్ అని, ఒక్కడు ఉత్తరప్రదేశ్లోని లలిత్పూర్ వాసి అని తేల్చారు. వీరిని పూర్తి స్థాయిలో ఇప్పుడు మూడు రాష్ట్రాల పోలీసు బృందాలు విచారిస్తున్నాయి. సిట్ బృందాలు ఒక్క వ్యక్తిని ఇండోర్ నుంచి , ఇద్దరిని యుపి నుంచి అదుపులోకి తీసుకున్నాయి. భర్తను చంపేందుకు తమను ఆమె కిరాయికి కుదుర్చుకుందని ఈ నిందితులు తెలిపారు. ఇప్పుడు అరెస్టు అయిన వారిలో ఆకాశ్ రాజ్పుత్, విశాల్ సింగ్ చౌహాన్, రాజ్ సింగ్ కుశ్వాహా ఉ న్నారు. వీరు నవయువకులే . ఈ కేసుకు సంబంధించి ఇండోర్కు చెందిన మరో వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## రైళ్ల నుంచి జారిపడి నలుగురు దుర్మరణం

మహారాష్ట్రలోని థానే జిల్లాలో సోమవారం లోకల్ రైళ్ల ప్రయాణికులు నలుగురు దుర్మరణం చెందారు. తొమ్మండుగురు వరకూ గాయాల పాలయ్యారు. రెండు రోజుల సెలవు తరువాత సోమవారం ఉదయం లోకో రైళ్లలో విధులకు చేరుకునే వేలాది మందితో ముంబై, థానే ఇతర ప్రాంతాల రైలు స్టేషన్లు కిటకిటలాడాయి. ముంబ్రా రైల్వే స్టేషన్ వద్ద కిక్కిరిసిన జనంతో వెళ్లుతున్న రైళ్లు మలుపు తిరిగే దశలో ప్యాసింజర్లు జారి పడి పట్టాలపై పడటంతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. చాలా మంది కిందపడటంతో గాయాలయిన వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ రైల్వే టర్మినస్కు వెళ్లుతున్న ఒక రైలు, కసరా వైపు వెళ్లుతున్న మరో రైలు ప్రయాణికులు గేటు వద్ద నిలబడి ,ఏచలు పట్టుకుని వెళ్లుతూ ఉండగా అదుపు తప్పి,



పట్టాలపై పడిపోవడంతో వారు చనిపోయారు. మృతులలో ఎక్కువ మంది రోజువారి వేతనాలపై వెళ్లేవారు ఉన్నారని వెల్లడైంది. ఏదో విధంగా గమ్యం చేరుకుని , పనులకు వెళ్లాలనే తపనతో కిక్కిరిసిన రైళ్లలోనే వెళ్లాల్సి రావడం ఇప్పటి దుర్ఘటనకు దారితీసింది. జరిగిన ఘటనపై రైల్వేబోర్డు స్పందించింది. సబర్బన్ రైళ్లలో ఇటువంటి ఘటనలు జరగకుండా ఆటోమోటిక్ డోర్స్ ఏర్పాటు చేయాలని ,ఇప్పుడు ఉన్న వాటిని వాటికవే మూసుకునే విధంగా చేయాలని నిర్ణయించారు. ముంబై , శివారు ప్రాంతాల్లో రోజుకూ సగటున 75 లక్షల మంది ప్రయాణిస్తుంటారు. ఇప్పటి ఘటనపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ విచారం వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టారని చెప్పారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే ప్రకటించారు.

# చక్కని ఆరోగ్యం

## మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి?

అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పొటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి.అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం.



## బ్లడ్ షుగర్ లెవెల్స్‌కు చెక్ పెట్టాలా?



మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలని చూస్తున్నారా? అయితే ఉదయాన్నే పరగడుపున మీరు తీసుకునే కొన్ని ఆహారాలు మీ బ్లడ్ షుగర్ గేమ్‌ను రోజు మొత్తం మార్చేస్తాయి. ప్రముఖ పోషకాహార నిపుణులు సూచించిన ఐదు ఆహార పదార్థాలను మీ దినచర్యలో భాగం చేసుకోండి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి, మీ రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా స్థిరీకరించడానికి సహాయపడతాయి. ఆధునిక జీవనశైలిలో చాలామందిని వేధిస్తున్న సమస్య రక్తంలో చక్కెర స్థాయిల హెచ్చుతగ్గులు. దీనిని నియంత్రించడంలో ఉదయం పూట మనం తీసుకునే ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రముఖ పోషకాహార నిపుణుడు రజత్ జైన్, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించేందుకు ఉదయాన్నే పరగడుపున తీసుకోవాల్సిన ఐదు అద్భుతమైన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ ఆహారాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి, రోజు మొత్తం రక్తంలో చక్కెరను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. 1. నానబెట్టిన బాదం: పావు కప్పు నీటిలో నానబెట్టిన 3–5 బాదం పప్పులను పరగడుపున తీసుకోవడం చాలా ప్రయోజనకరం. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా అడ్డుకుంటాయి. 2. ఉసిరి రసం: ఒక మీడియం సైజు ఉసిరిని పావు కప్పు నీటిలో కలిపి తీసుకోవడం వల్ల ప్యాంక్రియాస్ పనితీరు బలపడుతుంది. ఉసిరిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, క్రోమియం రక్తంలో చక్కెరను సహజంగా స్థిరీకరించడంలో సహాయపడతాయి. 3. దాల్చినచెక్క నీరు: ఒక కప్పు నీటిలో చిన్న దాల్చినచెక్క ముక్కను వేసి తాగడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. ఇది ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలో ఉండే వాపును కూడా తగ్గిస్తుంది. 4. మొలకెత్తిన పెసలు: అరకప్పు మొలకెత్తిన పెసలలో మీకు నచ్చిన తరిగిన కూరగాయలు కలిపి తీసుకోవచ్చు. ఇది ప్యాంక్రియాస్ పనితీరును బలపరుస్తుంది. రక్తంలో చక్కెరను సహజంగా స్థిరీకరించడంలో సహాయపడుతుంది. పెసలలో ఫైబర్, ప్రొటీన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. 5. మెంతి టీ: ఒక కప్పు వేడి నీటిలో ఒక టీస్పూన్ మెంతి గింజలు వేసి తయారుచేసిన టీని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి.

## ఏబీసీ జ్యూస్ రోజూ తాగితే ఏమవుతుందో తెలుసా..?



మంచి ఆరోగ్యం కోసం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు తినే వాటి ప్రభావం నేరుగా మీ ఆరోగ్యంపై ఉంటుంది. అందుకే ఆరోగ్య నిపుణులు అందరూ శరీరానికి కావాల్సిన పోషకాలను ఆహారం ద్వారానే తీసుకోవాలని చెబుతారు. మంచి ఆరోగ్యం కోసం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు తినే వాటి ప్రభావం నేరుగా మీ ఆరోగ్యంపై ఉంటుంది. అందుకే ఆరోగ్య నిపుణులు అందరూ శరీరానికి కావాల్సిన పోషకాలను ఆహారం ద్వారానే తీసుకోవాలని చెబుతారు. మీకు మంచి ఆరోగ్యం కావాలంటే కొన్ని రకాల జ్యూస్‌లను మీ ఆహారంలో చేర్చుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. పండ్లు, కూరగాయల జ్యూస్‌లలో పోషకాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చాలా రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి మిమ్మల్ని కాపాడతాయి. ఫ్రూట్ జ్యూస్ లు అందరూ తాగుతారు. కానీ.. వాటికంటే ఏబీసీ జ్యూస్ మరింత మంచిది. ప్రతి ఒక్కరూ రోజూ ఏబీసీ జ్యూస్ తాగాలని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ జ్యూస్‌లో శరీరానికి కావాల్సిన చాలా పోషకాలు ఉంటాయి. ఏబీసీ జ్యూస్ ఆరోగ్యానికి చాలా మంచిదిగా చెబుతారు. ఏబీసీ అంటే ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్. ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్ జ్యూస్ మిశ్రమం మీ ఆరోగ్యానికి అవసరమైన చాలా పోషకాలను అందిస్తుంది. మీరు 100 ఎఁశ్రీ ఏబీసీ జ్యూస్ తాగితే 45–50 కేలరీలు, 10–12 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 8–9 గ్రాముల చక్కెర, 0.5 గ్రాముల ప్రోటీన్, ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ జ్యూస్ శరీరాన్ని శుభ్రపరచడానికి, జీర్ణక్రియ, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే శరీరం శుభ్రపడుతుంది (టాక్సిన్స్ తొలగిపోతాయి). బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. క్యారెట్‌లో ఉండే పొటాషియం, ఫైబర్ కడుపు నిండినట్లు ఉంచుతాయి. ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల చర్మం మెరుస్తుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం సాగే గుణాన్ని తగ్గిస్తాయి. ముఖంపై వచ్చే వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మీ గట్ ఆరోగ్యాన్ని కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది జీవక్రియను పెంచడానికి, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి, మలబద్ధకం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే క్యారెట్లు మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే, ఈ జ్యూస్ తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నప్పటికీ, కొంతమందికి ఇది హానికరం కావచ్చు. ఈ జ్యూస్‌ను ఎక్కువగా తాగడం వల్ల కొంతమందికి గ్యాస్, ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ జ్యూస్ తాగే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను పెంచే ప్రమాదం ఉంది. మీకు రక్తపోటు సమస్యలు ఉంటే కూడా వీలైనంత తక్కువగా తీసుకోండి. బీట్‌రూట్ మీ రక్తపోటును మరింత తగ్గిస్తుంది. డైటీషియన్ సలహా మేరకు ఈ జ్యూస్ తాగడం మీకు మంచిది.

## మామిడి పండ్లు మిస్ చేసుకోకండి..!



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినటం మంచిది అంటున్నారు నిపుణులు. వేసవి అంటేనే మామిడి పండ్లకు సీజన్..నోరూరించే మామిడి పండ్ల కోసం ఏడాది అంతా ఎదురు చూస్తుంటారు చాలా మంది. అందుకే మామిడి పండును పండ్లలో రారాజుగా పిలుస్తారు. మామిడి పండ్లు రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. కేవలం రుచి కోసం మాత్రమే కాదు.. మామిడి పండ్ల వల్ల బోలెడన్నీ లాభాలు, ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి, ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది మంచి దృష్టికి అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినటం మంచిది అంటున్నారు నిపుణులు.

## నిమ్మతొక్కలో ఏముందిలే అనుకుంటున్నారా..?



చాలా మంది నిమ్మతొక్కలను బయటపడేస్తూ ఉంటారు. కానీ, నిమ్మ తొక్కలు కూడా అద్భుతమైన ప్రయోజనాలు అందిస్తాయని మీకు తెలుసా..? వాటి వల్ల ఉపయోగాలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. అవును, నిమ్మకాయతోనే కాదు వాటి తొక్కల వల్ల కూడా బోలెడన్నీ ఉపయోగాలుంటాయి. ఒక రకంగానే కాదు అనేక రకాలుగా వీటిని ఉపయోగించుకోవచ్చు. నిమ్మ తొక్కలు కూడా అద్భుతమై ప్రయోజనాలు అందిస్తాయి. ముఖ్యంగా నిమ్మకాయ తొక్క పోషక లక్షణాలతో నిండి ఉంటుంది. నిమ్మ తొక్కలు విటమిన్ సి తో నిండి ఉంటాయి. ఇది రోగ నిరోధక శక్తిని పెంచటంలో సహాయపడుతుంది. సాధారణ వ్యాధులతో పోరాడటానికి మన రోగనిరోధక శక్తిని బలపరిచేందుకు విటమిన్ సీ ఉపయోగపడుతుంది. నిమ్మ తొక్కలలో ఉండే బయోఫ్లావనాయిడ్స్ ఎముకల ఆరోగ్యానికి, ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి. నిమ్మ తొక్కలు యాంటీ బాక్టీరియల్ భాగాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గుండె ఆరోగ్యాన్ని నిర్వహించడానికి, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే ఫ్లేవనాయిడ్‌లతో నిండి ఉన్నాయి. నిమ్మ తొక్కలలోని ఫైబర్ కంటెంట్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది, గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే ఈ ప్రక్రియలో బరువు తగ్గడాన్ని సులభతరం చేస్తుంది. నిమ్మ తొక్కలలో ఉండే బయోఫ్లావనాయిడ్స్ ఎముకల ఆరోగ్యానికి, ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి. నిమ్మ తొక్కలు యాంటీ బాక్టీరియల్ భాగాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా నోటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నిమ్మ తొక్కను ఎండబెట్టి పొడిచేసి తీసుకుంటే అనేక పోషకాలను లభిస్తాయి. ఇందులో ఉండే పొటాషియం హైబీపీని తగ్గిస్తుంది. నిమ్మ తొక్క పొడి రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. గుండె జబ్బులను నివారిస్తుంది. అంతేకాదు.. నిమ్మ తొక్క పొడిలో క్యాన్సర్ కణాలను నాశనం చేసే గుణాలున్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది. నిమ్మ తొక్కలను జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగించవచ్చు. వీటిని పేస్ట్ లాగా తయారు చేసి వాడుకోవచ్చు. నిమ్మ తొక్కలను నూనెలో వేడి చేసిన తర్వాత చల్లార్చాలి. ఈ నీటిని జుట్టుకు పట్టించటం వల్ల తలలో చుండ్రు సమస్య తగ్గుతుంది. స్నానం చేసేటప్పుడు నిమ్మ తొక్కతో శరీరాన్ని రుద్దితే క్రిములు తొలగిపోతాయి.

# సినిమా

## ఏంటి తమ్ముడు ఈ గోల హీరోయిన్లతో ట్రైలర్ డేట్ అనౌన్స్‌మెంట్!



ఇటీవల టాలీవుడ్ మూవీ ప్రమోషన్లలో డిఫరెంట్‌గా ట్రై చేస్తున్నారు. అందరికంటే కాస్తా భిన్నంగా చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. తాజాగా నితిన్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'తమ్ముడు' మేకర్స్ అదే అలానే ట్రై చేశారు. గతంలో మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసేందుకు కొత్తగా ట్రై చేశారు. తాజాగా ట్రైలర్ అప్డేట్ ఇ?చ్చేందుకు మరోసారి అదే స్టైల్‌నే ఫాలో అయ్యారు. హీరోయిన్లు హడావుడి చేస్తూ ట్రైలర్ డేట్ ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో 'నేను అడగడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విషయంలోనూ అంతే' అంటూ వర్ష బొల్లమ్మ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. అయితే మేము చెప్తాం అంటూ అక్కడే ఉన్న హీరోయిన్ సప్తమీ గౌడ, స్వాసిక చెబుతారు. ఈ మాట విన్న లయ అసలు మీరిద్దరు ఎవరు? అని ప్రశ్నిస్తుంది. వేరే సినిమాలో నటించి.. తమ్ముడు అనుకున్నారా? అంటూ వర్ష బొల్లమ్మ నవ్వులు పూయిస్తుంది. చివర్లో డైరెక్టర్ ఎంట్రీ ఇచ్చి.. ఏంటి మీ గోల? మీ డౌట్స్ క్లారిఫై అవ్వాలంటే ట్రైలర్ చూడండి అని అనడంతో వీడియో ముగుస్తుంది. టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తమ్ముడు ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కాగా.. ఈ సినిమాలో సప్తమి గౌడ, లయ, వర్ష బొల్లమ్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ మూవీ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.



## ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్. 2021 డిసెంబరులో రిలీజైన ఈ సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ తీస్తున్నారు. షూటింగ్ చాలావరకు పూర్తి చేశారు. జూన్ 10న అంటే రేపటి రోజున బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. తొలి భాగానికి ఏ మాత్రం తగ్గకుండా ఈసారి కూడా సినిమాని ప్లాన్ చేస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఆ విషయం అర్థమవుతోంది. తొలి భాగంతో పోలిస్తే ఈసారి బాలకృష్ణ లుక్‌లో చిన్నపాటి మార్పులు చేశారు. పొడవాటి జుత్తుతో పాటు పొడుగు గడ్డంతో బాలకృష్ణ సరికొత్తగా కనిపించారు. మంచు కొండల్లో ఆయన్ని పరిచయం చేస్తూ.. ఓ ఫైట్ సీన్ చూపించారు. 'నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ విలన్‌కి వార్నింగ్ ఇచ్చే ఓ డైలాగ్ కూడా ఉంది. మంచు కొండల్లో బాలయ్య నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ కాస్త కృత్రిమంగా అనిపించాయి. అలానే విలన్ ఎవరనేది రివీల్ చేయలేదు. ఎప్పటిలానే తమన్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఆకట్టుకున్నాడు. సెప్టెంబరు 25న సినిమాని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మరి అది తేదీకి పవన్ 'ఓజీ' కూడా రిలీజ్ కానుంది. ఇద్దరూ వస్తారా? లేదంటే ఎవరైనా తప్పుకొంటారా అనేది చూడాలి? ఈ సినిమాకు బోయపాటి దర్శకుడు కాగా.. 14 రీల్స్ సంస్థతో పాటు బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ఓ నిర్మాతగా వ్యవహరిస్తోంది. 'అఖండ' నుంచి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన బాలయ్య.. తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలతో వరస హిట్స్ అందుకున్నారు. తాజాగా రిలీజైన 'అఖండ 2' టీజర్ చూస్తుంటే మరోసారి ప్రేక్షకుల్ని అలరించడం ఖాయమనిపిస్తోంది.

## పరువాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్





## కవలలను టార్గెట్ చేసి చంపే సైకో కిల్లర్.. ఓటీటీలో ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్..

ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో పలు కొత్త సినిమాలు రిలీజవుతున్నాయి. అలాగే ఓటీటీలోనూ పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. ఈ వారం ఓటీటీల విషయానికి వస్తే.. సమంత శుభం, మలయాళం సినిమా జింఖానా, అలాగే రానా నాయుడు లాంటి ఆసక్తికర సినిమాలు,వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వస్తున్నాయి. అయితే వీటితో పాటు ఓ ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ కూడా స్ట్రీమింగ్ కు వస్తోంది. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ సినిమా జనాలకు బాగా నచ్చేసింది. ఒక పట్టణంలో సీరియల్ కిల్లింగ్స్ జరుగుతూ ఉంటే వాటిని అడ్డుకునేందుకు పోలీసులు ఎలాంటి ప్లాన్ వేశారు అనేది ఈ మూవీలో చక్కగా చూపారు. ఇక ఐఎమ్‌డీబీ కూడా ఈ సినిమాకు 7.9 రేటింగ్ ఇవ్వడం విశేషం. సినిమా కథ విషయానికి వస్తే.. వైజాగ్‌లో వరుస హత్యలు జరుగుతుంటాయి. తొలుత ఈ కేసును ఏసీసీ డీల్ చేస్తాడు. అయితే విచారణ మధ్యలోనే అతనికి యాక్సిడెంట్ అవుతుంది. దీంతో సిన్సియర్ పోలీసాఫీసర్ అయిన హీరో చేతికి ఈ కేసు వస్తుంది. ఈ హత్యల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. చనిపోయినవారంతా కవలలు అని, ఇద్దరిలో ఒకరిని మాత్రమే చంపుతున్నారని హీరో తెలుసుకుంటాడర. మరి ఈ హత్యలు చేస్తున్న సీరియల్ కిల్లర్ ఎవరు? ట్విన్స్‌లో ఒకరిని మాత్రమే ఎందుకు చంపుతున్నాడు? వారితో సీరియల్ కిల్లర్‌కు ఉన్న సంబంధం ఏంటి? పోలీసులు ఈ కేసును సాల్వ్ చేశారా? చివరకు హంతకుడిని పట్టుకున్నారా? లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ ఇంటెన్స్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ పేరు లెవెన్. నవీన్ చంద్ర హీరోగా నటించాడు. రియా హరి, శశాంక్, అభిరామి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించారు. ఏఆర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. మే 16న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో13 నుంచి లెవెన్ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడేవారికి లెవన్ ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.

# జగన్ అదే తప్పు... మళ్లీ..మళ్లీ చేస్తున్నారా

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో



ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చి పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

# శభాష్ మాధవీలత...

**ఒంగోలు :** కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది.

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం.అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది.ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం.నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటీష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ.50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే భారత్ రైలు పరు గులు తీస్తోంది.ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేథా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో



నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధా నంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అద్భుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, ఏఔజ నుంచి ః.ంవఇష్ట్ర, ఔమి వరంగల్ నుంచి ఓ.ంవఇష్ట్ర (గోల్డ్ మెడల్), ఎమి మద్రాస్ నుంచి ఖష్ట్ర.ఆ (2000) పూర్తి చేశారు. 2003 నుంచి ఎమొఇలో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ ూఇంఓలో చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఎమొఇలో మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్భుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది

## పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..

-మొదటిపేజీ తరువాయి

భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో.. గంజాయి మత్తులోనో...వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని, దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. సీఎం నిర్వహించిన సమీక్షలో సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**స్పందించిన జాతీయ మహిళా కమిషన్**

అనంతపురం జిల్లాలో యువతి హత్యపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా తీసుకున్న కమిషన్.. హత్య ఘటనపై ఏం చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక పంపాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది.

## వీళ్లా మహిళల గౌరవాన్ని కాపాడేది?

**గుంటూరు:** ఏడాది కూటమి పాలనలో ఏపీలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాజాగా.. మహిళల గౌరవం పేరిట కూటమి నేతలు సాక్షి ఆఫీసులపై చేస్తున్న దాడులను, కొమ్మినేని అరెస్ట్ తదితర అంశాలను ఖండిస్తూ.. చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్‌లకు ఆయన చురకలంటించారు. పారదర్శక, అవినీతి రహిత, న్యాయబద్ధమైన, అధికారులకు స్వేచ్ఛ.. అన్నింటికి మించి సంక్షేమ పథకాలతో సమర్థవంతంగా గత వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలన మోసాలతోనే గడిచిపోయింది. ఇచ్చిన హామీలేవీ అమలు చేయకపోగా.. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, జనాల దృష్టి మరలించేందుకు అలజడి సృష్టిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఎలాంటి వ్యాఖ్యలు చేయని సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయించారు. ఇది చట్టబద్ధంగా జరిగిన అరెస్ట్ కాదు.. రాజకీయ దురుద్దేశంతో జరిగిన అరెస్ట్. వాస్తవాలను వక్రీకరించి ఒక పథకం ప్రకారం సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడుతున్నారు. మహిళల గౌరవాన్ని రక్షిస్తున్నామన్న నినాదం వెనుక ఈ ప్రభుత్వ లక్ష్యం ఒక్కడే.. సొంత ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించడం!. అలాంటప్పుడు ఇది నిజమైన మహిళా గౌరవ రక్షణా?. ఈ ఘటనలు వారి అసలైన వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయి. ప్రజల ముందు ఒక ప్రచారాన్ని నిర్మించుకుంటూ.. నిజమైన విలువలను మాత్రం పూర్తిగా విస్మరిస్తున్నారని కింద వీడియోలు వెల్లడిస్తున్నాయి..

అమ్మాయిల వెంటపడమంటే ఊరుకుంటారా నా ఫ్యాన్స్. ఏమయ్యా.. ఊరుకోరు కదా. ఎళ్లి ముద్దైనా పెట్టాలి.. లేదా కడుపైనా చేసేయాలి అంతే.. అంతే కమిట్ అయిపోవాలి. ఏదో ఒకటి: నందమూరి బాలకృష్ణ ఏడాది కాలంలో 188 రేపులు, 15 హత్యాచారాలు ఇదేనా మహిళలకు రక్షణ కల్పించడం అంటే?. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరిమండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై టీడీపీ నేతలే అత్యాచారానికి పాల్పడడం.. లాంటి ఘటనలు తాజా నిదర్శనాలు. ఇదేనా వాళ్లు ప్రజలకు ఇచ్చిన హామీ?. ఇదేనా వాళ్లు కాపాడుతున్న మహిళా గౌరవం?.. వాళ్ల చేతలు, మాటలు.. పొంతన లేకుండా పోతోంది. మహిళల పట్ల వీరి వైఖరి సిగ్గుచేటు. మహిళల గౌరవాన్ని రక్షిస్తున్నామన్న వంకతో కక్షసాధింపు చర్యలు తీసుకోవడం అత్యంత దారుణమైన చర్య" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## రాజకీయాల్లోకి జూనియర్?

-మొదటిపేజీ తరువాయి

పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## తిరుమలకు భారీగా పెరిగిన రద్దీ



**తిరుమల :** వేసవి సెలవులు ముగిసి మరో నాలుగురోజుల్లో పాఠశాలలు ప్రారంభంకానుండటంతో తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుమల కొండపై ఎటుచూసిన భక్త జన సందోహమే కన్పిస్తోంది. సెలవుదినాలు కావడంతో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తిరుమలలో ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతోందని టీటీడీ అధికారులు వివరించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు దర్శనానికి 6 గంటలు పడుతోంది. కల్యాణకట్టలు, లడ్డూ కేంద్రం, అఖిలాండం, అన్నప్రసాద భవనాలూ రద్దీగా మారాయి. గదులకు డిమాండ్ మరింత పెరిగిపోయింది. గదులు పొందేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరాల్సి వచ్చింది. సీఆర్వో ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాలు కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయిస్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు జారీ చేసే భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసం కూడా రద్దీగా మారాయి. నిన్న స్వామివారిని 88వేల2వందల57 మంది భక్తులు దర్శించుకోగా 45వేల068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల రూపేణ శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు. ఈనెల 9 నుంచి 11వతేదీవరకు తిరుమలలో శ్రీవారి ఆలయంలో సాలకట్ల జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. ఏటా జ్యేష్ఠమాసంలో మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహించనున్నారు. మొదటి రోజున శ్రీ మలయప్ప స్వామివారి బంగారు కవచాన్ని తొలగించి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నానం, తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండో రోజు ముత్యాల కవచంతో స్వామిని అలంకరిస్తారు. మూడోరోజు తిరుమంజనాదులు పూర్తిచేసి తిరిగి బంగారు కవచాన్ని సమర్పిస్తారు. జ్యేష్ఠాభిషేకం సందర్భంగా తిరుమలకు భక్తుల రాక మరింత పెరుగుతుందని టీటీడీ అంచనా వేస్తోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.